జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 77 విశాఖపట్నం గురువారం 24 నవంబరు 2022 8 పేజీలు వెల : 5.00

## త్వరలో భూ వివాదాలన్నింటికీ....

# చెక్ పెడతాం...

## నరసన్నపేటలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్ నేడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో పర్యటిస్తున్నారు. బుధవారం ఉదయం నరసన్నపేటలోని సభా వేదిక వద్దకు చేరుకున్న సిఎం ముందుగా సర్వే స్టాల్స్‌ను పరిశీలించారు. అధికారులతో వివరాలడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష (రీ సర్వే) పత్రాల పంపిణీని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఆధునిక డిజిటల్ రెవెన్యూ రికార్డులు సిద్ధమైన గ్రామాల్లో రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ జరగనుంది. జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సభలో సిఎం జగన్ మాట్లాడుతూ ... భూ సర్వే రికార్డుల ప్రక్షాళన అనే గొప్ప కార్యక్రమం రెండేళ్ల కిందట మొదలైందని, రైతులందరికీ వారి భూ హక్కు పత్రాలు అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 2 వేల రెవెన్యూ గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతుందని హర్షాన్ని వ్యక్తం చేశారు. 7,92,238 మంది రైతులకు భూ హక్కు పత్రాలు అందనున్నాయన్నారు. ఫిబ్రవరిలో రెండో దశలో 4 వేల గ్రామాల్లో సర్వే జరుగుతుందని తెలిపారు. మే 2023 నాటికి 6 వేల గ్రామాల్లో భూ హక్కు పత్రాలు అందుతాయని వివరించారు. ఆగస్ట్ 2023 నాటికి 9 వేల గ్రామాల్లో సర్వే పూర్తవుతుందని సిఎం జగన్ తెలిపారు. వచ్చే ఏడాది చివరి నాటికి రాష్ట్రమంతటా సమగ్ర సర్వే పూర్తి అవుతుందని అన్నారు. 80 శాతం నుంచి 90 శాతం సివిల్ కేసులు భూములకు సంబంధించినవేనన్నారు. రికార్డులు సరిగా లేకపోవడం, మ్యూటేషన్ సరిగా లేకపోవడం వల్ల సమస్యలున్నాయని, ఎలాంటి సివిల్ వివాదాలు తావుండకూడదని అడుగులు ముందుకేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా ప్రతి కమతానికి నెంబర్ ఇస్తామని సిఎం జగన్ తెలిపారు. హద్దు రాళ్లు కూడా పాతి రైతులకు భూహక్కు పత్రం ఇవ్వబోతున్నామని ప్రకటించారు. సరైన వ్యవస్థ లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, ఆ పరిస్థితులు మార్చాలని అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. భూ వివాదాలన్నింటికీ చెక్ పెడతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనంతరం టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుపై జగన్ విమర్శలు చేశారు. తనకు తాను పార్టీ పెట్టుకుని అధికారంలోకి వస్తే ఎంజీఆర్.. ఎన్టీఆర్.. జగన్ అంటారనీ, కూతురునిచ్చిన మామ పార్టీని కబ్జా చేస్తే వాళ్లను చంద్రబాబు అంటారని సిఎం ఎద్దేవా చేశారు. ఎన్నికలప్పుడు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసేది చంద్రబాబు అని, అలాంటి చంద్రబాబుకు వత్తాసు పలుకుతున్న దుష్టచతుష్టయాన్ని ఏమనాలి ? అని ప్రశ్నించారు. సభలో ప్రసంగం అనంతరం.. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష (రీ సర్వే) పత్రాల పంపిణీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు.

## కేంద్రం నుండి చంద్రబాబుకు పిలుపు

### మోదీ అధ్యక్షతన సమావేశం.. చంద్రబాబుకు ఆహ్వానం..



అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు డిసెంబర్ 5న దిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగే రాజకీయ పార్టీల అధ్యక్షుల సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఫోన్ చేసి ఈ సమావేశానికి ఆహ్వానించారు. భారత్‌లో నిర్వహించే జీ-20 భాగస్వామ్య దేశాల సదస్సుపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. దీని ద్వారా రాజకీయ పార్టీల సూచనలు, అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం తెలుసుకోనుంది. రాష్ట్రపతి భవన్‌లో డిసెంబర్ 5న సాయంత్రం 5 గంటలకు ఈ సమావేశం జరగనుంది. జీ-20 దేశాల కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తున్న విషయం తెలిసిందే.

## 560 అంగన్వాడీ సూపర్‌వైజర్ పోస్టులకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఅంగన్వాడీ సూపర్‌వైజర్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గతంలో 560 పోస్టులకు ఏపీ ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 50 మార్కులకుగానూ 45 మార్కులకు నిర్వహించిన రాత పరీక్షకు 21,000ల మంది హాజరయ్యారు. మిగిలిన 5 మార్కులకు స్పోకెన్ ఇంగ్లీష్ టెస్ట్ నిర్వహించారు. వీరిలో 1 : 2 నిష్పత్తిలో 1,194 మందిని స్పోకెన్ ఇంగ్లీష్ టెస్టుకు ఎంపికచేశారు. ఒక్కొక్కరికీ 3 నుంచి 5 నిముషాల నిడివితో స్పోకెన్ ఇంగ్లీష్ వీడియోలు రికార్డు చేసిన తర్వాత ఇంత మంది వీడియోలు చూడటం కష్టమని అధికారులు భావించారు. మెరిట్ లిస్ట్‌లో ఉన్నవారిని మాత్రమే స్పోకెన్ ఇంగ్లీష్ విడియోలు అప్‌లోడ్ చేయాలని సూచించడంతో అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. దీంతో కొందరు అభ్యర్థులు నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఫలితాల ప్రకటనను నిలిపివేస్తూ హైకోర్టు స్టే విధించింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన కోర్టు స్టేను ఎత్తివేస్తూ నిబంధనల ప్రకారం పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించింది. దీంతో వీటికి సంబంధించిన ఫలితాలు త్వరలోనే విడుదలవ్వనున్నాయి.

## పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆనంద బోస్ ప్రమాణం



పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా సీవీ ఆనంద బోస్ బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు న్యాయమూర్తి ప్రకాశ్ శ్రీవాస్తవ.. ఆనంద బోస్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి బెంగాల్ సీఎం మమత బెనర్జీ, స్పీకర్ బిమన్ బెనర్జీ, మంత్రులు హాజరయ్యారు. 1977 బ్యాచ్ కు చెందిన రిటైర్డ్ అధికారి అయిన బోస్.. ఈ నెల 17 న పశ్చిమబెంగాల్ కొత్త గవర్నర్ నియమితులయ్యారు. ఇవాళ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆనంద్ బోస్ గతంలో ఐఏఎస్ అధికారిగా పలు జిల్లాల్లో కలెక్టర్ గా .. కేంద్రంలోని పలు మంత్రిత్వ శాఖల్లో సెక్రటరీ, ప్రిన్స్ పల్ సెక్రటరీ, యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ .. చీఫ్ సెక్రటరీ తదితర కీలక బాధ్యతలను నిర్వర్తించారు. విద్య, అటవీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి శాఖల్లో కూడా ఆనంద బోస్ సేవలందించారు.

## ఎంతో హార్డ్ వర్క్ చేస్తే గుజరాత్ అభివృద్ధి చెందింది: మోడీ



గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ .. ప్రచారంలో బీజేపీ దూకుడు పెంచుతోంది. తాజాగా ప్రధాని మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెహసానాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ...20 ఏళ్లలో గుజరాత్ ఎంతో మార్పు చెందిందని అన్నారు. ఇప్పటి జనరేషన్?కు గతంలో గుజరాత్ ఎన్ని కష్టాలు పడ్డది తెలియదన్నారు. ఎన్నో ఏళ్లు.. ఎంతో హార్డ్ వర్క్ చేస్తే.. గుజరాత్ అభివృద్ధి చెందిందని చెప్పారు.

**డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి..**

అంతకుముందు ప్రధాని మోడీ ద్వారకలో పర్యటించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ద్వారక బీజేపీ అభ్యర్థి పబుబా మానెక్ లతో కలిసి ద్వారక శ్రీకృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్?తోనే గుజరాత్ అభివృద్ధి సాధ్యమన్నారు.

## ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోండి : దీదీ



కోల్‌కతా : రాష్ట్రంలో అర్హులందరూ ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉండేలా చూసుకోవాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటర్ లిస్టులో మీ పేరు ఉండేలా చూసుకోండి..లేకుంటే ఎన్‌ఆర్‌సీ పేరుతో డిటెన్షన్ శిబిరాలకు మిమ్మల్ని పంపుతారని ఆమె హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఆర్‌సీ పేరుతో ఇలా చేయడం సిగ్గుచేటని దీదీ ఆక్షేపించారు. కోల్‌కతాలో బుధవారం జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో దీదీ మాట్లాడారు. పేద ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించరాదని, ఫ్లైవోవర్ నిర్మాణం పేరుతో రైల్వేలు ఎలాంటి పరిహారం అందచేయకుండా పేదలను ఖాళీ చేయించినట్టు తన దృష్టికి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఏ ఒక్కరినీ శరణార్థులుగా చేసేందుకు తాను అనుమతించనని దీదీ స్పష్టం చేశారు. మీ భూములు ఎవరైనా బలవంతంగా తీసుకుంటే ఆందోళన చేపట్టండి..మీ వెంట రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు. వంద రోజుల పని కార్యక్రమం నిధులను కేంద్రం విడుదల చేయడం లేదని దీదీ ఆరోపించారు. రైతులకు కేంద్రం నుంచి ఎరువులు అందడం లేదని దుయ్యబట్టారు. ఈ విషయంలో కేంద్రానికి లేఖ కూడా రాశామని, కేంద్రం ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఎరువుల తయారీ చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాలకు చెందిన పేదలకు 4701కు పైగా భూమి పట్టాలను సీఎం మమతా బెనర్జీ అందచేశారు.

## అసోంలో భారీ అగ్నిప్రమాదం..

### 200 కు పైగా ఇళ్లు దగ్ధం



అసోం-నాగాలాండ్ సరిహద్దులోని కర్బీ అంగ్లాంగ్ జిల్లాలోని బోకాజన్ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో 200 కు పైగా ఇళ్లు, దుకాణాలు దగ్ధమయ్యాయి. ఇళ్లలోని పలు గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు మరింత ఉధృతంగా తలెత్తాయి. మంటలకు పలు బైకులు, కార్లు ఆహుతయ్యాయి. ఇళ్లలోని నగదు, ఆహారవస్తువులు, దుస్తులు, ఇతర విలువైన డాక్యుమెంట్లు మంటల్లో కాలిబూడిదయ్యాయి. ప్రమాదంలో ఎంత నష్టం జరిగిందో ఇప్పుడే చెప్పలేమని అధికారులంటున్నారు. ఈ అగ్నిప్రమాదంపై పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నికీలలు సంభవించాయని పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ జిల్లాలో ఇలాంటి అగ్నిప్రమాదాలు జరుగడం సర్వాసాధారణమైపోయాయి. ఈ ఏడాది జూన్ నెలలో జెంగా? బజార్ ప్రాంతంలో, అక్టోబర్ నెలలో గోలాఘాట్ ప్రాంతంలో కూడా భారీ అగ్నిప్రమాదాలు సంభవించాయి.



## బొమ్మసాని సుబ్బారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గొల్లపూడి మాజీ సర్పంచ్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల నాయకుడు బొమ్మసాని సుబ్బారావు రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు అలంకరించి పేద వర్గాలకు సేవ చేయాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ , రాజేష్. మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్..

## మగ్గం వర్క్ లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ

రైల్వే కోడూర్ :అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఈరోజు స్థానిక గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నాబార్డు కడప వారి సహకారంతో మగ్గం వర్క్ నందు శిక్షణ పొందిన 30 మంది మహిళలకు ఈ రోజు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి బి. విజయ విహారి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా దేశవ్యాప్తంగా పలు సేవా సంస్థలతో కలిసి మహిళలకు ఉపాధి అందించే శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రైల్వేకోడూరు గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇక్కడ మగ్గం వర్క్ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . ప్రస్తుతం బాగా అధునాతన డిజైన్లు కలిగిన వస్త్రాలను ధరించడం సహజమైందన్నారు ఇటువంటి సమయంలోనే నూతన డిజైన్ల తో మీ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. మహిళలకు బ్యాంకుల నుండి రుణం పొంది ఈ స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకొనుటకు మా సహకారం అందిస్తామన్నారు. శ్రీలిఖి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు సుభద్ర మాట్లాడుతూ మహిళలు ధైర్యంతో భవిష్యత్తు వైపు అడుగు వేయాలన్నారు స్వయం ఉపాధి రుణాలు పొందడంలో నా వంతుగా సహకరిస్తామన్నారు. గ్లోబల్ సర్వే ట్రస్ట్ చైర్మన్ కె. పార్థసారథి మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి స్వయం ఉపాధి అందించే శిక్షణాలను మండల స్థాయిలో అందిస్తే చాలామంది మహిళలకు ఉపయోగపడుతుందన్నారు అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



## పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయండి: ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



ఓబులవారిపల్లి : అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం లో ఈరోజు ఉదయం ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరై పెండింగ్లో ఉన్న పలు సమస్యలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు,ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరుముట్ల శ్రీనివాసులు గారు ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, ఏపీటూరిజం డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డి, ఎంపీపీ చిర్ల నాగమ్మ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడినాగేంద్ర,వైస్ ఎంపీపీ గౌరీశంకర్ రాజు,సుమిత్ర, జడ్పిటిసి లక్ష్మీ నరసయ్య, సర్పంచ్ జైపాల్ రెడ్డి,ఎంపీడీవో విజయరావు,ఎమ్మార్వో పీర్ ముని,మరియు అధికారులు పాల్గొన్నారు

## మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

ప్రజాపాల ప్రతినిధి (నవంబర్23):పల్నాడు జిల్లా,రాజుపాలెం మండలం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రాజుపాలెంలో ఎంపీపీ స్కూల్ నందు మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత కమ్యూనిటీ మొబిలైజర్ గడ్డిపతి కోటి రత్నం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిబిఆర్సి కో కన్వీనర్ మే డే వెంకటరమణ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ స్కీమ్స్ నీ అందరు వినియోగించుకోవాలని అమ్మఒడి వైయస్సార్ చేయూత రైతు భరోసా ఇటువంటి ఉచిత పథకాలను వినియోగించుకుంటూ అలాగే ఈ శ్రమ పై లేబర్ ఇన్సూరెన్స్ పై కూడా అవగాహన కలిగి ఉండాలని ఈ శ్రమ వల్ల సహజ మరణం సంభవిస్తే రెండు లక్షలు యాక్సిడెంట్లుగా జరిగితే 500000 యాక్సిడెంట్లు ఏవైనా కాలు చేతులు విరిగినట్లయితే రెండు లక్షలు లబ్ధి పొందే అవకాశం ఉంది అలాగే లేబర్ ఇన్సూరెన్స్ వల్ల రెండు కాన్పులకు ఒక కాన్పుకి 20000 చొప్పున రెండు కాంపులకు 40 వేలు వచ్చే అవకాశం ఉంది అలాగే అనుకోకుండా యాక్సిడెంట్ల వల్ల ఏమైనా జరిగినప్పుడు రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు భీమా వర్తించి అవకాశం ఉంది అని తెలియజేశారు హెచ్ఎం నాగమల్లేశ్వరి మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వాల నుండి వస్తున్నటువంటి స్కీమ్స్ ని వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం రోజా కుమారి ఏఎన్ఎం శశికళ ఆశ వర్కర్ జి ప్రమీల మరియు మహిళలు పాల్గొన్నారు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు, నవంబర్ 23 : ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం ప్రజలకు అందించాలని పరితపిస్తున్న శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఉదయం ముత్తుకూరు మండలం వల్లూరు గ్రామ శివాలయంలో కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో విశిష్టమైనదని, శివునికి ఎంతో ప్రీతికరమైనదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అందిస్తున్న శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని ఆ మహా దేవుడిని ప్రార్థించినట్లు చెప్పారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న మంత్రి భక్తులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణమ్మ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, సర్పంచ్ ప్రతాప్, ఎంపీడీవో హేమలత, తాసిల్దార్ మనోహర్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు విష్ణువర్ధన్ రెడ్డి, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అలల ఉధృతికి చిక్కుకున్న ముగ్గురు విద్యార్థులను ప్రాణాలకు తెగించి కాపాడిన కానిస్టేబుల్ నాగరాజు



మచిలీపట్నం టౌన్: నవంబర్ 23 : ప్రజాపాలన :విజయవాడలోని ఒక ప్రైవేట్ కళాశాల నందు బీటెక్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు సరదాగా మంగినపూడి బీచ్ నందు కేరింతలతో ఆడుకుంటూ ఉండగా ఒక్కసారిగా అలల ఉధృతికి లోతునకు కొట్టుకుపోయారు. బీచ్ పరిసరాల్లో విధుల్లో ఉన్న బందరు తాలూకా పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్- 556 నాగరాజు కొట్టుకుపోతున్న ముగ్గురిని గమనించి, బీచ్ ఒడ్డున స్థానికంగా ఉన్న జాలర్ల, స్థానికుల సహాయం తీసుకుని, తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తనవద్ద ఉన్న ఒక తాడును తీసుకుని ఒక చివర నడుముకి కట్టుకొని, మరొక చివర ఒడ్డున ఉన్నవారికి పట్టుకోమని ఇచ్చి సముద్రం లోపలికి వెళ్లి కొట్టుకుపోతున్న ముగ్గురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు. అలల తాకిడికి తట్టుకోలేక లోపలికి కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులని కానిస్టేబుల్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సురక్షితంగా ఒడ్డుకి చేర్చడంతో అక్కడ ఉన్న వారంతా ఊపిరి పిలుచుకున్నారు. ముగ్గురు విద్యార్థులు యొక్క ఆరోగ్యం నిలకడగా ఉండడంతో, వారికి కొద్దిసేపు విశ్రాంతి అందించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు పంపే ఏర్పాటు చేశారు. ఆపదలో ఉన్న వారిని కాపాడడానికి ప్రాణాన్ని సైతం లెక్కచేయని కానిస్టేబుల్ యొక్క సాహసానికి అక్కడ ఉన్న స్థానికులంతా హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు

## బాలల సృజనాత్మకతకు సైన్స్ ఫెయిర్ ఎంతో మేలు




గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్జిబిషన్ బాలల సృజనాత్మకతకు ఎంతో మేలు చేస్తాయని పాఠశాల కమిటీ చైర్మన్ పెంటిమేను చిన్ని, ప్రధానోపాధ్యాయులు ఉషారాణి అన్నారు.బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను పీ చిన్ని ప్రారంభించి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని,తల్లి తండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 9వార్డు మెంబర్ గంటి వెంకటేష్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, శశిబాల,అరుణ కుమారి,ఈవీ రమణ, సురేష్ కుమారి,శ్రీనివాస్, శారధ,కృష్ణవేణి, జగదీష్,శ్రీదేవి, లక్ష్మీ,విద్యాకమిటీ సభ్యులు లు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## షాపులను తనిఖీ చేసిన తూనికలు కొలతలు శాఖా అధికారులు



ప్రజాపాలన ప్రతినిధి (నవంబర్23):పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం కేంద్రమైన రొంపిచర్లలో గల షాపులను బుధవారం తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీ చేశారు. తూనికలు కొలతల శాఖ ఇన్ స్పెక్టర్ ఎన్. అల్లూరయ్య ఆధ్వర్యంలో గ్రామంలో బేకరీ షాపులను, కిరాణా దుకాణాలను, హోటళ్లను, తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా తూనికలు కొలతలు శాఖ ఇన్ స్పెక్టర్ అల్లూరయ్య మాట్లాడుతూ షాపులలో వినియోగదారులకు సరుకులు ఇచ్చేటప్పుడు నిష్పక్షపాతంగా కాటా వేసి ఇవ్వాలని అన్నారు. షాపుల యజమానులు సరుకుల వినియోగానికి ఉపయోగించే కాటాకు ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందాలని అన్నారు. షాపులలో ప్రభుత్వం వారి ముద్ర ఉన్న కాటాలను వినియోగించాలని అన్నారు. ఆ విధంగా కాటాలు లేకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతలు శాఖ సిబ్బంది,షాపు యాజమానులు పాల్గొన్నారు.

## నిస్వార్థంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గుడివాడ ప్రభుత్వ హాస్పటల్ సూపర్డెంట్




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 23: డాక్టర్ ఇందిరా దేవి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆకాంక్షించారు.గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఇందిరా దేవి జన్మదిన వేడుకలను గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది డాక్టర్ ఇందిరా దేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తూ, సిబ్బందికి సలహాలు సూచనలిస్తూ అందరి మన్ననలు అందుకున్న డాక్టర్ ఇందిరా దేవి రాబోవు రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పార్స్ ఈసీ మెంబర్ గా ఉప్పుతల శివయ్య నియామకం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిది:విజయవాడ స్నేహ టీవీ ఆఫీస్ లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ శివయ్య కార్మిక కుటుంబం నుంచి వచ్చారు అనేక కార్మిక ఉద్యమాలలో పనిచేసిన వ్యక్తి విరు తాపీ మేస్త్రి గా ఉన్నారు.ఉప్పుతల శివయ్య కు స్టేట్ ఈసీ మెంబర్ గా నియామక పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం నమ్మిఅప్పారావు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తమ యొక్క కష్టపడ్ తత్వాన్ని గుర్తించి ఈ నియామకాన్ని అందజేయడం జరిగిందన్నారు. నూతనంగా ఈసీ మెంబర్ గా నియమితులైన ఉప్పుతల శివయ్య మాట్లాడుతూ సెంట్రల్ కన్వీనర్ శివ భాగ్య రావు మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ అప్పారావు యాదవ్ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా శక్తి వంచన లేకుండా కృషిచేసి పార్స్ అభివృద్ధిలో పాలుపంచుకుంటాను అని ఈ సందర్భంగా అన్నారు.

## పద్మనాభం మండలంలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి దీపోత్సవం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 23: కన్నులు పండుగ ఘనంగా జరిగింది బుధవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు అనంత పద్మనాభ స్వామి కొండ క్రింది పావంచ దగ్గర నుంచి పైన గుడి వరకు మొత్తం 1325 మెట్లు కు ఇరువైపులా ప్రమిదలు తో దీపాలు వెలిగించారు ఈ యొక్క కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాలు వారే కాక ఇతర జిల్లాల నుంచి కూడా ప్రతి ఏడాది వస్తూ ఉంటారు గత మూడేళ్లుగా కరోనా కారణంగా ఆంక్షలు మధ్య కొద్ది మంది మాత్రమే నిర్వహించారు ఈ సంవత్సరం ఎన్నడూ లేనంతగా భక్తులు తాకిడి ఉదయం నుంచే ప్రారంభమైంది ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు అన్ని ఏర్పాట్లు చేయడం వల్ల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగలేదు అలాగే పోలీస్ వారు ఎక్కడికక్కడ ట్రాఫిక్ ను నియంత్రించడం వలన కొండకు వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా స్వామివారి దర్శనం చేసుకున్నారు దీపోత్సవం అయి కొండపై ఉన్న అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు కొండ కింది ఉన్న కుంతి మాధవ స్వామి ఆలయానికి కూడా వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు తొలి పావంచ వద్ద ఉన్న నారాయణేశ్వర స్వామి ఆలయాన్ని కూడా భక్తులు దర్శించుకున్నారు గోస్తని స్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది ఉచితంగా ప్రసాదాలు పంపిణీ చేశారు భక్తులకు త్రాగునీటి సౌకర్యం కూడా ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు సినీ హీరో కిరణ్ అబ్బవరం సోమవారం దర్శించుకుని సందడి చేశారు.

## శేకూరు ఉన్నత పాఠశాలలో సైన్సు ఎగ్జిబిషన్



గుంటూరు: – జిల్లా విద్యాశాఖాధి వారి ఉత్తర్వులు మేరకు నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల స్థాయిలో సైన్సు ఎగ్జిబిషన్ ని నిర్వహించుటమైనది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీ కేసన సత్యనారాయణ ప్రసాద్,సీనియర్ ఎల్.యఫ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గురిజాల శ్రీనివాసరావు ఉపాద్యాయులు శ్రీ బత్తుల ముత్యాల రావు,శ్రీ పఠాన్ యూషుభ్ ఖాన్,శ్రీ పి.యస్. కోటేశ్వరరావు, బాబ్జీ,మేకల సుబ్బారావు, శ్రీ మతి వసంత లక్ష్మీ,శ్రీ మతి కళ్యాణి, శ్రీ మతి రాధ గారు,శ్రీ దాసరి శ్రీనివాసరావు, వివిడి కిషోర్, శ్రీ మతి జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.పి.యస్.ప్రవీణ్ కుమార్ బహుజన ఉద్యోగులకు ఆదర్శం...



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: – తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 55వ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా గుంటూరు జిల్లా ప్రవీణ్ కుమార్ యూత్ సంజీవ్ మరియు గంగాధర్ నాయకత్వంలో పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దేవ సోత్తు చంద్ర నాయక్ భూపతి సునీల్ కుమార్ మరియు నవ్యాంధ్ర చర్మకారుల రాష్ట్ర అధ్యక్షులు ఏజెన్ల సుబ్బారావు మాదిగ తదితరులు పాల్గొని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజ్యాధికారం వైపు ప్రయాణిస్తూ మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని తెలియజేసినారు

# వైయస్సార్ సంపూర్ణ పోషణ.. అవగాహన సదస్సు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: కోరుకొండ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గోకవరం సెక్టార్ లో గల సచివాలయం వారిగా అవగాహన సదస్సు సిడిపిఓ ఝాన్సీ రాణి ఆదేశాల మేరకు గోకవరం నాలుగవ సచివాలయం పరిధిలో గల మూడు అంగన్వాడీ కేంద్రాల్లో గల తల్లులకు,గర్భవతులకు, బాలింతలకు సంజీవయ్య నగర్ అంగన్ వాడి సెంటర్లో ఫోర్ట్ ఫైడ్ రైస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మరియు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఇంగ్లీష్ బోధనపై సూపర్ వైజర్ ఇందిర రాణి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు హాజరై వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంను లబ్ధిదారులైన తల్లులందరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని తెలియజేశారు. మెనూ ప్రకారము వండించిన ఆహారం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ తోలేటి రమ్య శ్రీ ప్రసాద్,వార్డు మెంబర్ బొడ్డపాటి యశోద వీర చంద్రం, సచివాలయం సిబ్బంది ప్రసాద్, అంగన్వాడీ టీచర్స్ గుమ్మడి బేబీ,బళ్ళ ధార, సిహెచ్ సత్యవతి, ఆశా వర్కర్స్ కందికట్ల నాగమణి, కంది గట్ల నాగలక్ష్మి,తేలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఊరేగింపు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో కార్తీకమాసం పురస్కరించుకొని చివరి రోజు ముందు ప్రతి సంవత్సరం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారిని ఊరేగింపుగా ఊరు పురవీధుల్లో ప్రజలు అందరికీ స్వామి వారి దర్శనాన్ని కలిగించి భజనలు చేస్తూ హర హర మహాదేవ శంభో శంకర నామాన్ని స్మరిస్తూ స్వామి వారికి హారతులు ఇచ్చి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు చంద్రమౌళి సుబ్బారావు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అలాగే గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి సేవలు పాల్గొన్నారు

## కస్తూరిబా బాలికల గురుకుల కళాశాల గదుల నిర్మాణానికి భూమిపూజ చేసిన యంపిపిసునీతసాయి శంకర్



పల్నాడుజిల్లా, దుర్గి ప్రజాపాలన ప్రతి నిధి: మండల కేంద్ర మైన దుర్గి కస్తూరిబా బాలి కల గురుకుల కశాశాల నిర్మాణానికిమంగళవారం యంపిపి యేచూరి సునీత సాయి శంకర్ భూమిపూజ చేశారు. నాడు నేడు కార్యక్ర మంలో భాగంగా కోటి 4లక్షల రూపా య ల తో నాలుగు గదుల నిర్మాణం చేపడతా మ ని యసెస్మి చైర్మన్ బా ణావత్ మోతిలాల్ నా యక్ తెలిపారు నాడు నేడు కార్యక్రమయం ఇ ఓ మల్లిఖార్జునరావు ఈ పనులను పర్యేక్షి స్తారు. ఈకార్యక్రమం లో దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డు కమి టీ చైర్మన్ వెలిదండి గోపాల్.జడ్పీటీసీ శెట్టి పల్లి యలమంద, యం పిటిసి కటకం గోపాల్, యగటీల బుచ్చిబాబు. జడ్పీహైస్కూల్ చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు కస్తూరిబా యస్ ఓ వే ల్పుల దానమ్మ . సిఆ ర్పికిషోర్.కస్తూరిబా టీ చర్లు.సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాసు నాయక్ ,సచివా లయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో భార్యా భర్తలకు నామినెటెడ్ పదవులు

శ్రీ కాళహస్తి, ప్రజాపాలన ప్రతినిధి :శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వైసీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ సిరాజ్ భాషాకు తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.అయితే గత 8 నెలల క్రితం ఆయన సతీమణి షేక్ ఫర్జానా కు రాష్ట్ర బ్యూటిఫికేషన్ బోర్డు డైరెక్టరుగా నామినెటెడ్ పదవిని కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు నామినెటెడ్ పదవులు రావడం చర్చనీయాంశంగా మారింది.అయితే వైసీపీ కోసం కృషి చేసిన ఎంతో మంది నామినెటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిజమైన వైసీపి నాయకులుకు నామినెటెడ్ పదవులు ఇవ్వాలని పలువురు ఆశావహులు కొరుతూ వున్నారు.

# నవరత్నాలతో పేదల సంక్షేమాభివృద్ధికి బాటలు: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో నవరత్నాల పథకాల ద్వారా ప్రజల సంక్షేమాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాటలు వేస్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బుధవారం 59 వ డివిజన్ 243 వ వార్డు సచివాలయ పరిధి అజిత్ సింగ్ నగర్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండి రుహల్లా, నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానాలతో కలిసి ఆయన పాల్గొన్నారు. రైతు బజార్ సందర్శన రైతు బజార్లో కూరగాయల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలని మల్లాది విష్ణు పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా స్థానిక రైతు మార్కెట్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తూనికలు, ధరల పట్టికలను పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు తక్కువ ధరకు అందుతున్నదీ, లేనిదీ వినియోగదారులతో మాట్లాడి తెలుసుకున్నారు. బోర్డులపై రాసిన ధరలు అందరూ పాటించాలని ఎలాంటి వ్యత్యాసాలు రాకూడదని తెలిపారు. ప్రతి దుకాణం వద్ద శుభ్రత పాటించాలని సూచనలు చేశారు. అలాగే మార్కెట్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అంబేద్కర్, డీఈ రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సిడిఓ జగదీశ్వరి, నాయకులు హాఫీజుల్లా, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, నందెపు సురేష్, చింతా శ్రీను, కొండా లక్ష్మి, నేరెళ్ల శివ, శాంతకుమారి, అమిత్, గల్లెపోగు రాజు, మేడా శ్రీను, మున్షీ, కొండలరావు, తమ్మిశెట్టి రాజా, చిన్నారావు, నాగేశ్వరరావు, లాయర్ చిన్నా, జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన జేఏసీ సమావేశం ఏర్పాటు చేసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ధారా సురేష్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. జగ్గంపేట దళిత గిరిజనల సమావేశం మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు దారా సురేష్ ఏర్పాటు చేశారు. దళితులకు పేద వాళ్ల కి అన్యాయం జరుగుతోందని ఈ సమావేశాలు ఏర్పాటు చేశానని రాష్ట్రంలో దళితులని అన్నివిధాల గా అనగ తొక్కుతున్నరని అనేక రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెపుతామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కో ఆర్డినేటర్ చెంగలరావు అన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దారా సురేష్ మాట్లాడుతూ దళితుల పట్ల చిన్న చూపు చూస్తున్నా పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు మా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎక్కడ ప్రభుత్వం స్పందించక పోయిన మేము అండగా నిలబడి న్యాయం కోసం పోరాటం చేస్తామని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కో ఆర్డినేటర్ చెంగలరావు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దారా సురేష్, బిఎస్ పి జిల్లా ప్రెసిడెంట్ సుబ్బు బాయ్, పిఠాపురం నియోజకవర్గం బి ఎస్ పి కాండ్రువల్లి లోవరాజు, జగ్గంపేట ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆకుమర్తి గణేష్, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీస్ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు గంపల రాజాబాబు, ఎ ఐ ఎమ్ డి ఎస్ నేషనల్ ప్రెసిడెంట్ కాపరపు కుమార్, ఎపి దళిత ఏపీ ప్రెసిడెంట్ ఎడ్ల సత్తిబాబు,దళిత సంఘాల నాయకులు,అధికారులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బీసీల పక్షాన పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి



బిసి ల పక్షాన పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి మాత్రమే ఆంధ్రప్రదేశ్ లో బిసి లను ఈ కుటుంబ, ప్రాంతీయ పార్టీల నాయకులు ఓటు బ్యాంకు రాకీయాలకు మాత్రమే వాడుకున్నారు తప్ప వారిని రాజకీయంగా కానీ ఆర్థికంగా కానీ ముందుకు తీసుకెళ్లడానికి ఈ నాయకులకు మనసు రాదు. రాష్ట్రంలో బిసిల సమస్యల కోసం బిజెపి నిరంతరం పోరాటం చేస్తునే ఉన్నది. అలాగే రాబోయే రోజుల్లో బిసి లను ఐక్యం చేసి ఈ ప్రాంతీయ పార్టీలు బిసి లకు చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ బిసి ల సమస్యలు పరిష్కారం కోసం పోరాడతాం. బిసిలలో రాజకీయ చైతన్యం తీసుకోస్తాం. బిసి సమాజం అభ్యున్నతికి రాజ్యాధికారానికి ఏకైక రాజకీయ వేదిక భారతీయ జనతా పార్టీ. ఈ రాష్ట్రంలో బిసి సమాజం బిజెపి తో బిసి సమాజంలో పుట్టిన మోదీజీ తో ఉంది. బిసిలు అందరం ఏకమై ఈ నెల 27న ఏలూరులో తలపెట్టిన "బిసి సామాజిక చైతన్య సభ" ను విజయవంతం చేస్తాం. ఈ కుటుంబ పార్టీల బానిసత్వ సంకెళ్లు తెంచుకుని ఓ బిసి రా! కదలిరా!! అనే నినాదంతో బిసి స్వాభిమానం ఐక్యత రాజ్యాధికారం కోసం సభను విజయవంతం చేయాలి అని ఒబిసి మోర్చా పిలుపు ఇస్తుంది జగ్గంపేట నియోజకవర్గం కార్యవర్గ సమావేశంలో ఈరోజు పాల్గొన్నవారు మేక వీరబాబు జగ్గంపేట మండల బిజెపి అధ్యక్షులు కొండేటి గంగాధర్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు వేగిపత్రం ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇన్చార్జ్ నటేష్ కుమార్ కుమార్ సగరం మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లీలా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ జీడిపప్పు దినోత్సవ వేడుకలు



వేటపాలెం, నవంబర్ 23, ప్రజాపాలన : జాతీయ జీడిపప్పు దినోత్సవం సందర్భంగా, అనంత భారత్ క్యాష్యు ప్రొడక్ట్స్ సంస్థ నందు, ప్రత్తి వెంకటసుబ్బారావు, చంద్రశేఖర్ ల సంయుక్త ఆధ్వర్యంలో, అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించారు.వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షులు నున్నా నాగేంద్రరావు, పుష్పవల్లి చారిటబుల్ట్రస్ట్ చైర్మన్ బట్టా మోహనరావు, వేణుగోపాలస్వామి దేవస్థానం కార్యదర్శి చుండూరు నాగాంజనే యులు, వైశ్యప్రముఖులు వంకా శ్రీనివాసరావు పాల్గొని, సంస్థలో సేవలు అందించిన వారిని సత్కరించారు.సంస్థ ప్రతినిధి ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, జీడిపప్పుపరిశ్రమ 140సంవత్సరాలుగా, వేటపాలెంలో కొనసాగుతున్నదని,వేటపాలెం జీడిపప్పు దేశవ్యాప్తంగానే కాకుండా,ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధికెక్కి, గుర్తింపు పొందటం గర్వకారణంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అనేక సంస్కరణలు తెస్తున్నదని అన్నారు. జీడిపప్పు పరిశ్రమ, కార్మికుల ఉపాధికి పుట్టినిల్లు అని అన్నారు.కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, చిరంజీవి, పూల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, రమణయ్య, అంకయ్య, పెద్ద సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రత మన అందరిభాధ్యత



పల్నాడుజిల్లా, దుర్గి ప్రజాపాలన ప్రతి నిధి:గ్రామ పరిశుభ్రత మన అందరీ భాధ్యత అని యంపిపి యేచూరి సునీత సాయి శంకర్ అన్నారుఇల్లాలి చదు వు ఇంటికి వెలుగు అ న్నట్లు గ్రామ శుభ్రతకు కూడా ఇల్లాలేభాధ్యత వహించాలని కోరారు మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో ఐటిసి మిషన్ ఆధ్వర్యంలోవెలుగుగ్రామ సమాఖ్య యానిమే టర్లకు.యస్ హెచ్ జి లీడర్ల కు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతు లలో ఆ యన పాల్గొని మాట్లా డారు వికేంద్రీకృత గ్రా మీణ ఘనవ్యర్థాలని ర్వహణ పై అవగాహన కల్పించారు.జగనన్న స్వేచ్ఛ సంకల్పం ను ప్రతిమహిళా పాటించి మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధనకు పాటు ప డా లన్నారు. తొలుత ఐటి సి జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీ నివాస్ జగ నన్న స్వేచ్ఛ సంకల్పం యొక్క విశిష్టతను గు రించి వివరించారు. త డిచెత్త పొడి చెత్త వేరు చేయడం వల్ల వచ్చే లాభనష్టాలను గురించి వివరించారు. జిల్లా రి సోర్స్ పర్సన్ బొల్ల య్య మాట్లాడుతూ ప్ర తి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్క రూ పరిశుభ్రత ను పా టించాలని అన్నారు.వె లుగు ఎ.సి.శ్రీ లక్ష్మీ మా ట్లాడుతూలేచింది నిద్ర లేచింది మహిళాలోకం దద్దరిల్లింది గ్రామ స్వ రాజ్యం అని మహిళల ను తన ప్రసంగంద్వా రా చైతన్య పర్చింది. కమ్యూనిటీ ఆర్గనైజర్ యాకోబు కొన్ని ప్లే కార్డుల తో ఒక గేమ్ ఆడించి వారు ఎంత వరకు అర్థం చేసుకు న్నారో దీని ద్వారా తె లుసు కున్నారు.ఈకా ర్యక్రమములో ఎఒ శివ ప్రసాద్, ఎపియం లక్ష్మీ నారాయణ. విఓఎ లు.యస్ హెచ్ జి లీడర్లు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా గుర్రప్పాలెం దేవి సెంటర్లో భారీ అన్నదానం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో దేవి సెంటర్లో ఉన్నటువంటి శ్రీ వినాయకుని గుడి వద్ద భక్తులు కమిటీ వారు దాతలు సహాయ సహకారాలతో సుమారు 3000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ పడాల రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి రాంబాబు, సెక్రటరీ పడాల దుర్గాప్రసాద్, మరియూ దేవి సెంటర్ యూత్ భక్తులు పాల్గొన్నారు



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 24, నవంబరు 2022

## సంక్షేమం అమలుకు సరైన దారేది?

ప్రభుత్వసేవల పంపిణీ మెరుగ్గా ఉండడం ఎలా సాధ్యమవుతుంది? స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించడం వలన కాక, సేవల పంపిణీ కేంద్రీకృతంగా జరగడం ద్వారా మాత్రమేనని తమిళనాడు ఆర్థిక మంత్రి పళనివేల్ త్యాగరాజన్ నొక్కి చెప్పారు. సేవలను కేంద్రీకృతంగా అందించడం వల్లే గ్రామీణ ప్రాంతాలలో సమానత్వం సాకారమయిందని ఆయన అన్నారు. నిజానికి గ్రామ స్థాయిలో స్వపరిపాలన సంస్థలకు అధికారాలు కట్టబెడితే కులం, మతం తదితర అంశాలు ప్రభావితం చేసి అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందవనే అర్థంలో ఆయన ఇటీవల ఒక సమావేశంలో మాట్లాడారు. తమిళనాడు మంత్రి వ్యాఖ్యల్ని రాజకీయ నాయకుల వాగాడంబరంగా కొట్టి పారెయ్యొచ్చు. అయితే ఆయన దేశంలో పలు మానవాభివృద్ధి సూచీలలో, ప్రభుత్వసేవల పంపిణీలో ముందంజలో ఉన్న తమిళనాడు రాష్ట్ర ప్రతినిధి. అంతకుమించి ద్రావిడ అభివృద్ధి నమూనా గురించి సాధికారంగా మాట్లాడగల వ్యక్తి. కనుకనే త్యాగరాజన్ వ్యాఖ్యలు సహజంగానే పరిశోధకులు, సామాజిక కార్యకర్తల దృష్టిని మరొకసారి ప్రభుత్వసేవల పంపిణీ నమూనాకు సంబంధించి ఒక ముఖ్యమైన ప్రశ్న వైపు మళ్లించాయి. భారత దేశంలో ప్రభుత్వ సేవల పంపిణీపై విస్తృతంగా పరిశోధన చేసిన అమెరికాలో జార్జ్ టౌన్ యూనివర్సిటీ 'ప్రొఫెసర్ రాజేష్ వీరరాఘవన్'- ప్రభుత్వాల చిత్తశుద్ధితో పాటూ, పథకాల రూపకల్పన, దిగువ స్థాయిలో అధికారుల-నాయకుల కుమ్మక్కు అనే అంశాలు ప్రభుత్వ పథకాల అమలు విజయాన్ని నిర్దేశిస్తాయని అనే తన పరిశోధనలో ప్రొఫెసర్ రాజేష్ వీరరాఘవన్ నిర్ధారించారు. అమెరికాలోని జార్జి టౌన్ విశ్వవిద్యాలయ ఆచార్యుడైన రాజేష్ మన దేశంలో ప్రభుత్వ సేవల పంపిణీపై విస్తృతంగా పరిశోధన చేసిన సామాజిక శాస్త్రవేత్త. ఒక వాస్తవం ఏమిటంటే ప్రభుత్వ పథకాల వైఫల్యాలలో పాలకుల రాజకీయ చిత్తశుద్ధి పాత్ర గురించి జరిగినంతగా ఇతర అంశాలపై చర్చ జరగలేదు. మన దేశంలో ప్రభుత్వ సేవల పంపిణీకి సంబంధించి విస్తృతంగా రెండు ప్రధాన నమూనాలు ఉన్నాయి. మొదటిది, ప్రభుత్వ సేవలు పంచాయితీల కనుసన్నలలోనే అమలు చేయడంబీ రెండోది, పథకాల అమలు బాధ్యత పూర్తిగా కేంద్రీకృతంగా ఉండటం. మొదటి నమూనాలో పథకాలకి సంబంధించి ప్రభుత్వాలు నియమ నిబంధనలు రూపొందించడానికి మాత్రమే పరిమితమవుతాయి. లబ్ధిదారుల ఎంపిక నుంచి పథకాల ప్రయోజనాలు అందించడం వరకూ మొత్తం ప్రక్రియ పంచాయితీ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మాత్రమే జరుగుతుంది. రెండో నమూనాలో స్థానిక సంస్థల బాధ్యత నామమాత్రంగా ఉంటుంది. పంచాయితీలకు పథకాల లబ్ధిదారుల ఎంపిక నుంచి పథకాల ప్రయోజనాల వరకూ ఎలాంటి పాత్రా ఉండదు. అమలులో అన్ని దశలూ రాష్ట్ర/కేంద్ర స్థాయిలోనే నిర్ణయమవుతాయి. దీనినే 'టాప్ డౌన్ మోడల్' అంటున్నారు. నిజానికి ఈ చర్చకు మన దేశంలో ఒక చారిత్రక, తాత్విక నేపథ్యం ఉంది. భారత జాతీయోద్యమ కాలంలోఅత్యంత ప్రజాదరణ గల నాయకులైన మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్‌లు ఈ దేశ అభివృద్ధికి సంబంధించి పైన పేర్కొన్న రెండు వేర్వేరు మార్గాలు ఎంచుకున్నారు. మహాత్ముడు గ్రామ స్వరాజ్యం ప్రబోధిస్తే బాబాసాహెబ్ దానికి పూర్తి విరుద్ధమైన మార్గానికి ప్రాధాన్యమిచ్చారు. గ్రామాలు దేశానికి వెన్నెముక అని గాంధీ విశ్వసించారు. గ్రామాల స్వయం ప్రతిపత్తి, స్వయం సమృద్ధి ద్వారా మాత్రమే దేశ అభివృద్ధి సాధ్యమని అయన భావించారు. గాంధీ భావనలో స్వయంప్రతిపత్తి, స్వయం సమృద్ధి కలిగిన గ్రామాలు ఏర్పడితే వాటికవే ఒక ఆదర్శ సంప్రదాయ సమాజం తయారవుతుంది. ఈ సమాజాలలో ప్రతి ఒక్కరూ మిగిలిన వారితో సామరస్యంగా జీవిస్తారు. గాంధీజీ 'గ్రామ స్వరాజ్య దార్శనికత' తో అంబేద్కర్ తీవ్రంగా విభేదించేరు. పుస్తకంలో 'గాంధేయ వాదం ధనిక వర్గాల, విశ్రాంతి వర్గాల సిద్ధాంతం' అని బాబా సాహెబ్ అభివర్ణించారు. 'గ్రామం అంటే స్థానికత, అజ్ఞానం, సంకుచితత్వం, మతతత్వాల గుహ తప్ప మరొకటి కాదు' అని రాజ్యాంగ నిర్మాణ చర్చలలో అంబేద్కర్ అన్నారు. సామాజిక అంతరాలతో కునారిల్లుతున్న గ్రామాలకు స్వయంప్రతిపత్తి వల్ల బలమైన వర్గాలు పక్షపాతంతో వ్యవహరిస్తాయని, ఆ బలాఢ్యులు మిగిలిన వారి స్వేచ్ఛను దెబ్బతీయవచ్చని ఆయన ఊహించారు. అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి బలమైన కేంద్రీకృత ప్రభుత్వ పాలన అంటే 'టాప్ డౌన్ మోడల్'కు అంబేద్కర్ ప్రాధాన్య మిచ్చారు. ఇప్పుడిక ఈ తాత్విక భూమికలు ఆచరణలో ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవడానికి 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (నరేగా) ఉదాహరణగా పరిశీలిద్దాం. దేశంలో ఉపాధి హామీ పథకం కొన్ని రాష్ట్రాలలో పంచాయితీల ఆధ్వర్యంలోనూ మరికొన్ని రాష్ట్రాలలో టాప్ డౌన్ పద్ధతిలోనూ అమలవుతోంది. ఉపాధి హామీ చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు సాలీనా 100 రోజులు కనీసం పని కల్పించాలి. పని కల్పన ఎక్కువగా జరిగితే పథకం అమలు బాగా ఉన్నట్లు మనం భావించవచ్చు. ఇప్పుడు పథకం క్రింద పని కల్పన అంశాన్ని పంచాయితీలకు అప్పగిస్తే ఏమి జరుగుతుంది లేదా టాప్ డౌన్ క్రింద అమలు చేస్తే ఏమి జరుగుతుందో చూద్దాం. ఉపాధి హామీ అమలు పంచాయితీలకు అప్పగిస్తే స్థానిక ప్రజాప్రతినిధులుగా సర్పంచులు కీలక బాధ్యతలు పోషిస్తారు. ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగితే సర్పంచు లకు ప్రజాదరణ పెరిగి తద్వారా ఎన్నికలలో వారి గెలుపు అవకాశాలు పెరుగుతాయి. కార్మికులకు ఉపాధి పనులు ఎక్కువగా లభించడానికి అవకాశం ఉంది. ఈ వాదన వినడానికి బాగున్నట్లు అనిపించినా, అమలు విషయానికి వచ్చే సరికి పరిస్థితి వేరేలా ఉంటుంది. సర్పం చులుగా ఎన్నికైన వారు సాధారణంగా పెద్ద రైతులు, అగ్ర కుల భూస్వామ్య వర్గాల నుంచి వచ్చిన వారు కావడం వలన ఉపాధి హామీ వలన కూలి రేట్లు పెంచాల్సివస్తుందని, అసలు ఆ పథకమే ఉండకూడదని భావించడం కద్దు. ఈ స్థితిలో సర్పంచులు తమ వర్గ ప్రయోజనాలు పక్కన పెట్టి దళిత, ఆదివాసీ, ఇతర పేదశ్రామిక వర్గాల ప్రయో జనాల కోసం పని చేస్తారా అనేది ముఖ్యమైన ప్రశ్న. ఇక రెండో నమూనాలో అంటే టాప్ డౌన్ పద్ధతిలో ఉపాధి హామీ పథకం ఎలా అమలవుతుందో పరిశీలిద్దాం. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాలలో ఈ పథకం అమలులో పంచాయితీల పాత్ర దాదాపు నామమాత్రమే. ఈ రాష్ట్రాలలో ఉపాధి హామీ అమలులో కీలక పాత్ర పోషించేది సర్పంచ్ కాదు, రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగి అయిన ఫీల్డ్ అసిస్టెంట్. సర్పంచ్ లానే ఇతను కూడా కావాలంటే కార్మికులకు పని ఇవ్వడం, లేదంటే మానేయడం చేయగలడు. కాకపోతే వీరు తమకు అప్పగించిన పని పూర్తి చేయలేకపోతే ఉద్యోగం కోల్పోయే అవకాశం ఉంది. సర్పంచ్ నైతే ఏమి చేయలేని ఉన్నతాధికారులు ఫీల్డ్ అసిస్టెంట్‌ను మాత్రం క్షణాలలో తొలగించగలరు. అందువలన కార్మికులకు కచ్చితంగా పని కల్పించడానికి వీరు సుముఖంగా ఉంటున్నారు. ఉపాధి హామీని పంచాయితీల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలతో పోల్చితే కేంద్రీకృత పద్ధతిలో అమలు పరుస్తున్న తమిళనాడు, ఉభయ తెలుగు రాష్ట్రాలే మంచి ఫలితాలు సాధిస్తున్నాయి.

# మానవవనరులే మన సంపద



బ్రిటన్ ప్రధానమంత్రిగా రిషి సునాక్ ఎన్నికైన మర్నాడు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో తన అనుభవాన్ని పంచుకున్నారు. భారతదేశంలో ఉన్న ఆయన తల్లి సుందర్ పిచాయ్‌కి ఫోన్ చేసి 'చూడు కన్నా, నీకన్నా ఎనిమిదేళ్ళు చిన్నవాడ్కెన రిషి సునాక్ బ్రిటన్ ప్రధాని అయ్యాడు. నువ్వు అమెరికాలో ఓ కంపెనీకి మాత్రమే సీఈవోవి' అన్నారట. 'కానీ...అమ్మా..నేను జో బ్కెడెన్ స్థానంలో కూర్చోలేను' అంటూ నచ్చచెప్పబోయారు సుందర్ పిచాయ్. 'ముందు నువ్వు ప్రయత్నించు. అసలు ప్రయత్నమే చేయకపోతే ఏమీ జరగదుగా' అన్నారట ఆమె. 'నేను ఏదోలా మా అమ్మ, నాన్నలకు నచ్చజెప్పగలను. కానీ చాలా దేశాల ప్రధానులు, అధ్యక్షుల పీఠాలు కదిలేట్టున్నాయి. ఇప్పటికే ఇండియాలోని చాలామంది పిల్లల పేరెంట్స్ వారి కెరీర్ లక్ష్యాలను కొత్తగా నిర్దేశించేశారు'. అని సుందర్ పిచాయ్ ముక్తాయించారు. ఇకపై ఎప్పటిలాగా భారతీయ యువత ఉపాధికోసం పాశ్చాత్య దేశాల ముంగిట నిలబడి చేయిచాచడం కాదు. తమ అద్వితీయ ప్రతిభతో రాణించి ఆయా దేశాలను ఏలే స్థాయికి చేరుకుంటారని సుందర్ పిచాయ్ నర్మగర్భంగా చెప్పారు. రెండు శతాబ్దాలు భారతదేశాన్ని పాలించిన శ్వేతజాతి బ్రిటన్‌ను శాసించే ప్రధానిపదవిని సునాక్ అధిష్టించిన నేపథ్యంలో దేశ దేశాలలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న భారతీయులు, భారతీయ మూలాలున్న ప్రముఖుల ప్రస్తావన చర్చకు వచ్చింది. ప్రవాస భారతీయులు అనగానే...సత్య నాదెండ్ల, సుందర్ పిచాయ్ లాంటి పేర్లే ఎక్కువగా వినిపిస్తాయి. కానీ ప్రపంచమంతా మనవాళ్లు విస్తరించారు. కొన్నిచోట్ల ఆర్థిక రంగానికి ఆయువుపట్టుగా నిలిస్తే, మరికొన్ని దేశాల్లో రాజకీయాలను శాసించే స్థితిలో ఉన్నారు. ఎక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా మన సంస్కృతి సంప్రదాయాలను ఎలుగెత్తి చాటుతూనే ఉన్నారు. రిషి సునాక్ తాను హిందూ సంస్కృతిని, సాంప్రదాయాలను పాటిస్తానని శ్వేతజాతీయుల గడ్డపై సగర్వంగా ప్రకటించారు. విదేశాంగ మంత్రిత్వశాఖ లెక్కల ప్రకారం 2020 నాటికే విదేశాల్లోని ప్రవాస భారతీయుల, భారతీయ మూలాలున్నవారి సంఖ్య మొత్తం 32 కోట్లు. ఇందులో భారతీయ పౌరసత్వం ఉన్నవారు దాదాపు 14కోట్లు. ఐరాస లెక్కల ప్రకారం ప్రపంచంలో ఇప్పటి వరకు అత్యధికంగా వలస వెళ్లింది భారతీయులే. ఇండియా వెలుపల మనవాళ్లు అత్యధికంగా నివసిస్తున్న దేశం అమెరికా. అక్కడ 44.60 లక్షలమంది ఉన్నారు. వారిలో 12 లక్షల 80వేల మంది ప్రవాసులు. 31లక్షల 80వేల మంది భారత సంతతికి చెందినవాళ్లు. అత్యధికంగా ప్రవాస భారతీయులున్న దేశాలు... యూఏఈ(34లక్షలు), సౌదీ అరేబియా (26లక్షలు), అమెరికా (12.80లక్షలు), ఆ తర్వాతి స్థానాల్లో కువైట్, ఖతార్, ఒమన్, నేపాల్, యూకే తదితర దేశాలున్నాయి. మారిషస్‌లో 66శాతం మంది భారతమూలాలున్న వారే! ప్రపంచంలో అత్యధికంగా స్వదేశానికి డబ్బు పంపిస్తున్న వారిలో మొదటి స్థానంలో ఉన్నది మనవాళ్లే. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం 2020 21లో భారత్‌కు ప్రవాసులు పంపిన మొత్తం సుమారు రూ.64లక్షల కోట్లు. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులు రాజకీయ, వ్యాపార, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో తరచూ మెరుస్తూనే ఉన్నారు. అమెరికా ఉపాధ్యక్షురాలిగా కమలా హారిస్ తో పాటు అధ్యక్షుడు జోబ్కెడెన్ బృందంలో కీలక స్థానాల్లో భారతీయులు అనేకులు ఉండటం మనవాళ్ల అత్యున్నత ప్రతిభ, అంకిత భావానికి నిదర్శనం. ఇక ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీల సారథ్యం భారతీయ మూలాలు గలవారికే దక్కడం ప్రజ్ఞాపాటవాల్లో వారు అందరికంటే పై మెట్టులో నిలువడమే కారణం. గూగుల్ సుందర్ పిచాయ్, సత్యానాదెండ్ల మైక్రోసాఫ్ట్, శంతన్ నారాయణన్ అడోబ్, రాజీవ్ సూరి నోకియా, రాజేష్ నంబియార్ కాగ్నిజెంట్, వసంత నరసింహన్ నోవర్టిస్, అరవింద కృష్ణ ఐ.బి.ఎం, లక్ష్మణ్ నరసింహన్ స్టార్‌బక్స్ తదితరులు ఆయా కంపెనీలను అగ్రపథాన నిలబెడుతున్నారు. ప్రపంచంలో ఏమూలకెళ్లినా అచ్చంగా మన సంస్కృతీ, సంప్రదాయాలలో 'మినీ ఇండియాలు'గా పేరు తెచ్చుకున్న కొన్ని ప్రదేశాలున్నాయి. యాభైవేలకు పైగా భారతీయులు ఉండే లండన్ లోని సౌతాల్ ప్రాంతాన్ని మినీ ఇండియా అని పిలుస్తారు. ఇక్కడ గురుద్వారా, దేవాలయం ఉన్నాయి. దీపావళి, హెూలీ లాంటి మన పండుగల్ని ఘనంగా నిర్వహిస్తుంటారు. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లోని బ్రిక్‌ఫీల్డ్స్ ప్రాంతాన్ని లిటిల్ ఇండియాగా పిలుస్తారు. ఇక్కడి స్థానికుల్లో ఎక్కువమంది భారతీయ మూలాలున్నవారే. భారత్‌లో దొరికే ప్రతి వస్తువూ ఇక్కడ లభిస్తుంది. ఇక్కడ నడుస్తుంటే భారతీయ వీధుల్లో తిరిగినట్టే ఉంటుందంటారు. అమెరికాలోని షికాగో నగరంలో డెవాన్ ఎవెన్యూకు వెళితే భారతీయ రెస్టారెంట్లే కాదు, చీరెల దుకాణాలు అత్యధికంగా కనిపిస్తాయి. ప్రపంచ ఫ్యాషన్ రాజధాని ప్యారిస్‌కి వెళ్లిన మనవాళ్లు తప్పనిసరిగా సందర్శించే ప్రాంతం రూ దు ఫాబొ. అక్కడ భారతీయులకు అవసరమైన దేశీయసరుకులే కాదు, ప్యారిస్ ఫ్యాషన్లు అద్దినదుస్తులూ దొరుకుతాయి. మనవాళు విశ్వవేదికపై అందరికంటే ఘనాపాటీలమని ఎప్పటికప్పుడు నిరూపించుకుంటున్నారు. మనవాళ్ల ప్రతిభకు ఏదేశమైనా పట్టం కడుతోందంటే అందుకు కారణం భారతదేశ మానవ వనరుల విలువను యావత్ ప్రపంచం గుర్తించడమే. కానీ, దేశంలోనే తగిన ప్రోత్సాహకర పరిస్థితులు కరవవుతున్నాయి. యువజనులు అత్యధికంగా ఉన్న దేశంలో ఆ యువశక్తిని సక్రమంగా వినియోగించుకోగలుగుతున్నామా? అంటే సంతృప్తికరమైన జవాబు రాదు. మంచి చదువుకు, చదువుకునే అవకాశాలకు దూరంగా మధ్యలోనే బడిమానేసి పనిలోనో, గనిలోనో కూరుకుపోతున్న మట్టిలోని మాణిక్యాలెన్నో. కంటి తుడుపుగా ప్రవేశపెడుతున్న ఏ పథకమూ వీరిని ఆదుకోలేకపోతున్నది. రాజకీయ సిద్ధాంత ప్రేరేపిత విద్యావిధానాలు అసల్కెన ప్రతిభను బయటకుతీసుకురాలేకపోతున్నాయి. పరీక్షలకే పెద్దపీటవేసి, సృజనాత్మకతకు బాటలు వేసే విద్యావిధానం కొరవడిన నేపథ్యంలో అసల్కెన ప్రజ్ఞ కప్పబడిపోతోంది. బడావ్యాపారులకు భారీ పెట్టుబడి రుణాలు ఇచ్చి మోసపోతున్న ప్రభుత్వాలు అదే సొమ్మును ఈ దేశ మానవవనరుల ఉద్ధరణకు పెట్టుబడిగా పెట్టి ఉంటే దేశానికి ఎంతో మేలు జరిగేది. ఇకన్కెనా జాతి సంపద అయిన యువత ప్రతిభను సానపట్టేందుకు ప్రాధాన్యం ఇస్తే సమీపకాలంలోనే మన దేశం అగ్రరాజ్యంగా అవతరిస్తుంది

# ప్రపంచం ముందు పరువు పోగొట్టుకున్నాం!




ఐక్యరాజ్యసమితిలోని 'మానవ హక్కుల మండలి' 193 దేశాలలో పౌర, మానవహక్కుల పరిస్థితిపై అయిదేళ్లకొకసారి సమీక్ష జరుపుతుంది. మానవ హక్కుల మండలిలో ఉన్న 43 దేశాలు, ఐక్యరాజ్యసమితిలో సభ్యులుగా ఉన్న 193 దేశాలు సమర్పించిన ఆయా దేశాలలోని మానవ హక్కుల పరిస్థితి నివేదికలపై సమీక్ష చేస్తాయి. సభ్య దేశాల నుంచి మానవ హక్కుల సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, పరిశోధనా సంస్థలు, ప్రజాస్వామిక వాదులు హక్కుల పరిస్థితిపై పొందుపరచిన నివేదికపై ఈ సమీక్షలు ఉంటాయి. ఈ ఏడాది నవంబరు 10వ తేదీన మూడున్నర గంటల పాటు భారతదేశంలోని హక్కుల పరిస్థితిపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో భారత అటార్నీ జనరల్ తుషార్ మెహతా నాయకత్వంలో పదిమంది సభ్యుల భారత బృందం పాల్గొన్నది. సమీక్షలో ఎత్తిచూపిన మానవ హక్కుల ఉల్లంఘన అంశాలపై ఈ బృందం వివరణలు ఇస్తూ జవాబులు చెప్పింది. గత మూడు తడవల సమీక్షల్లో చేసినట్టుగానే ఈసారి కూడా నిస్సిగ్గుగా అసత్యాల చిట్టా విప్పి ప్రపంచ వీక్షకుల ముందు పెట్టింది. అమెరికా ప్రతినిధి మన దేశంలో 'ఉపా' చట్టం అమలు తీరును ప్రశ్నించారు. ఇక్కడి మానవ హక్కుల కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు, రచయితలు, జర్నలిస్టులను అక్రమంగా జైళ్లలో పెట్టి మానవ హక్కులను ఉల్లంఘిస్తున్న వైనాన్ని ఎత్తి చూపారు. ఈ విషయంపై కెనడాతో సహా యూరోపియన్ దేశాలన్నీ భారత్ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశాయి. భారత దేశం ఐక్యరాజ్యసమితిలో చేసిన ఒప్పందాలన్నింటినీ తుంగలో తొక్కి హక్కుల ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించాయి. మానవ హక్కుల రక్షణ కార్యకర్తలకు (హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్) రక్షణ కల్పించే విషయంలో భారత్ పూర్తిగా విఫలమైందనీ, గత సమీక్షల సందర్భంలో మానవ హక్కుల మండలికి భారత్ ఇచ్చిన హామీలను అమలుపరచలేదని చాలా దేశాలు అభిప్రాయపడ్డాయి. లాటిన్ అమెరికన్ భాగంలోని చిన్న దేశాలైన కోస్టారికా, క్యూబా, మెక్సికో, సౌత్ జార్జియా, వెనిజులా, బ్రెజిల్, హైతీలు కూడా ఈ విషయంలో భారత్ పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాయి. ఇప్పటికైనా భారత్ మానవ హక్కుల కార్యకర్తల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు చేసి అమలులోకి తేవాలని కోరాయి. విదేశాల నుంచి ప్రభుత్వేతర సంస్థలకు అందించే ఆర్థిక సహాయానికి సంబంధించిన చట్టం (ఎఫ్.సి.ఆర్.ఎ) విషయంపై కూడా చాలా చర్చ జరిగింది. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాజిక సమస్యలపై ప్రజలతో పనిచేస్తున్న సంస్థలపై నిర్బంధం అమలవుతున్నదని, విదేశాల నుంచి నిధులు పొందే విషయంలో అడ్డంకులు కలిపిస్తూ ప్రభుత్వం చాలా ఇబ్బందులు పెడుతున్నదని పలు దేశాలు ఎత్తి చూపాయి. ఐరిష్ దేశ ప్రతినిధి ఈ విషయంలో ఇంకా లోతుగా విశ్లేషణ చేస్తూ, చట్టాన్ని సులభతరం చేస్తానన్న భారత్, ఎఫ్‌సిఆర్‌ఏ చట్టాన్ని ఇంకా బలోపేతం చేసిందని, ఆరువేల ప్రభుత్వేతర సంస్థల లైసెన్సులను రద్దు చేసిందని, ఇంకా చాలా సంస్థలు రిజిస్ట్రేషన్ అనుమతుల కోసం వేచి చూస్తున్నాయని వివరించారు. ఈ అంశంపై భారత ప్రతినిధుల బృందం నాయకుడు జవాబిస్తూ%--% విదేశీ నిధులతో సామాజిక కార్యక్రమాలు నిర్వహించే కొన్ని సంస్థలు చట్ట ప్రకారం నడుచుకోవడం లేదని, వాళ్ల కార్యక్రమాలు దేశ సంస్కృతికి, ప్రతిష్టకు భంగకరంగా ఉంటున్నాయని, అందువల్లనే వాటి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ఇంకా వ్యవహరిస్తున్నదని అన్నారు. 'ఉపా' చట్టం గురించి మాట్లాడుతూ దేశంలో తలెత్తుతున్న విధ్వంసం, టెర్రరిస్టు కార్యక్రమాలను అదుపు చేయడానికే ఈ చట్టాన్ని వాడుతున్నామని, దీనితోబాటు నేషనల్ సెక్యూరిటీ ఆక్ట్, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ చట్టాలు కూడా దేశ సమైక్యత, భద్రత కోసమే వాడుతున్నామని, మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన జాగ్రత్తలు ఈ చట్టాలలోనే పొందుపరచి ఉన్నాయని, దేశ భద్రత, సమైక్యత విషయంలో రాజీపడదల్చుకోలేదని అన్నారు. చాలా యూరోపియన్ దేశాలు భారత్‌లో భావ ప్రకటన హక్కు, సమావేశాలు నిర్వహించుకునే అంశాలపై అభిప్రాయాలు తెలిపాయి. లిథూనియా భావప్రకటనపైన, శాంతియుతంగా ధర్నాలు నిర్వహించుకునే విషయంలోనూ అడ్డంకిగా ఉన్న చట్టాలను సమీక్షించుకోవాలని కోరింది. చెకొస్లోవియా రాజద్రోహ నేరం, నేరస్మృతి లాంటి చట్టాలు అంతర్జాతీయ చట్టాల వెలుగులో ఉండాలని కోరింది. గ్రీస్ జర్నలిస్టులకు, పౌరసమాజంలో కార్యక్రమాలు నిర్వహించే సంస్థలకు తగినంత వెసులుబాటు ఉండాలని అభిప్రాయపడింది. జమ్మూ కశ్మీర్‌లో చాలాకాలం ఇంటర్‌నెట్ నిలిపివేయడం విషయంలో చాలా దేశాలు భారత్‌ను విమర్శించాయి. ఈ స్పందనలకు భారత ప్రతినిధి సమాధానం చెప్తూ, భారత రాజ్యాంగం భావప్రకటన స్వేచ్ఛ కల్పించినప్పటికి సహేతుకమైన అజమాయిషీ పెట్టవలసి వస్తుందని, ఈ ఆంక్షలు అంతర్జాతీయ ప్రకరణలోని పౌర, రాజకీయ హక్కుల చట్రంలోకి లోబడే ఉన్నాయని తెలిపారు. తన వాదనకు సమర్థనగా కొన్ని కేసుల్లో సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఉటంకించారు. మతమార్పిడి, మైనార్టీలపై అణచివేత, సామూహిక దాడులు వంటి అంశాలపై కూడా చాలా దేశాలు తీవ్రంగా స్పందించాయి. మహిళలపై అత్యాచారాలు, వారి అక్రమ రవాణా, బాలకార్మికుల పరిస్థితి తదితర అంశాలపై భారత్ చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా లేవని, ఇంకా చాలా నిబద్ధతతో వ్యవహరించాలని అన్నాయి. 60కి పైగా దేశాలు 'చిత్రహింసల నిరోధక ఒడంబడిక' విషయాన్ని ప్రస్తావించాయి. గత మూడు విడతలలో జరిగిన సమీక్షల్లో ఈ విషయాన్ని పలు దేశాలు ఎత్తి చూపాయి. భారతదేశం ఐక్యరాజ్యసమితిలో ఈ ఒడంబడికపై సంతకం చేసింది గానీ, అందుకు అనుగుణంగా పార్లమెంటులో చట్టం ఇంకా చేయలేదు. ఐక్యరాజ్యసమితికి సమర్పించిన నివేదికలోని హక్కుల అంశాలన్నీ భారత రాజ్యాంగంలో నిర్దేశించిన గౌరవంగా జీవించే హక్కు, భావప్రకటన స్వేచ్ఛ, జీవనోపాధుల రక్షణ చట్రంలోనివే. భారత ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఐక్యరాజ్యసమితి%--%మానవ హక్కుల మండలికి సమర్పించిన నివేదికలో హక్కుల అమలుకు సంబంధించిన 122 అంశాలను ప్రస్తావించి, వివరణ ఇచ్చింది. దేశంలో జాతీయ స్థాయిలో 9 మానవ హక్కుల కమీషన్లు, రాష్ట్రాలలో 180 రాష్ట్ర స్థాయి కమీషన్లు పనిచేస్తున్నాయని, ఈ సంస్థలన్నీ పౌరుల హక్కులు ఎప్పటికప్పుడు కాపాడుతున్నాయని, ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పాలన కొనసాగిస్తుందని భారత ప్రభుత్వం చెప్పుకుంది. కశ్మీర్‌లో హక్కుల ఉల్లంఘనపై వచ్చిన అభిప్రాయాలపై స్పందిస్తూ రాజ్యాంగ సవరణ తర్వాత కశ్మీరులో ప్రజలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్న పెద్ద అబద్ధం చెప్పింది. అంతర్జాతీయంగా దేశంలో హక్కుల అమలు విషయంలో ఇంతపెద్ద ఒత్తిడి వస్తుంటే, హక్కుల సంఘాలుగా, ప్రజాస్వామిక వాదులుగా మనం కూడా స్థానికంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి.

## నేడే రాస్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాపాలన న్యూస్ కాళహస్తి:రాస్ మహిళా వాణి శాఖ , పానగల్, శ్రీకాళహస్తి కార్యాలయం నందు గురువారం రోజున, రాస్ మరియు శ్రీ అరవింద్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో, ఉచిత కంటి వైద్య శిబిరాన్నిలి నిర్వహించనున్నట్లు ,రాష్ట్రీయ సేవా సమితి, పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1: గంట వరకు జరుగుతుందని, "50" సంవత్సరములు పైబడిన స్త్రీలు మరియు పురుషులు ఈ అవకాశాన్ని, సద్వినియోగపరుచుకోవాలని, వచ్చేవారు తప్పక తమ ఆధార్ కార్డును తీసుకొని రావాలని మరియు ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వారు, అదే రోజున హాస్పిటల్ కి వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని ,ఈ ఆపరేషన్లు ఉచితంగా చేయబడునని తెలిపారు.

## విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ నిర్వహించిన ఉపాధ్యా యుల బృందం



చందర్లపాడు నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి:రా బోవు సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని లక్ష్మీపురం ప్రా థమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుఇందిర ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆధ్వ ర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ కార్య క్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన పరిక రాలతో అనేక ఎక్స్పరిమెంట్స్ చేసి చూపించారు. ఒ క్కొక్కరు ఒక్కొక్క పరిక పరికరం సహాయంతో ఎక్స్ప రిమెంట్ చేసి ప్రదర్శించారు

## ఎస్ బి ఐ లైఫ్ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని సందర్శించిన జబర్దస్త్ కామెడీ ఆర్టిస్ట్ అప్పా రావు





జగ్గయ్యపేట నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి: అనుకోని సంఘటనలు జరిగి ప్రమాదవశాత్తు కుటుంబ పెద్ద మరణించినపుడు ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేది ఇన్సూరెన్స్ కంపెనీ లేనని జబర్దస్త్ కామెడీ ఎంటర్టైనర్ అప్పారావు (ఆసం అప్పీ) అన్నారు. బుధ వారం ఆయన పట్టణంలో కోదాడ రోడ్డులో ఉన్న ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్. కార్యాలయాన్ని సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరె న్స్ వల్ల కుటుంబాలకు చేకూరే ఉపయోగాల గురించి వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య బీ మా, ప్రమాద బీమా లు కూడా అవసరమేన న్నారు. పెరుగుతున్న ఖర్చుల కనుగుణంగా ఆదాయం లేన ప్పుడు ఏవైనా అనుకోని ప్రమాదాలు జరిగినపుడు వారిని ఆర్థికంగా ఆదుకునేది ఇన్సూరెన్స్ కంపె నీలేనని తెలిపారుజగ్గయ్యపేట బ్రాంచిలో మొదటి స్థానం లో ఉన్నసీనియర్ లైఫ్ మిత్ర మాశెట్టి రమేష్ బాబు ని దుస్సాలువతో అప్పారావు చేతుల మీదుగా సత్క రించారు. అదే విధంగా కార్యాలయ సిబ్బందితో పా టు లైఫ్ మిత్ర లు అందరూ జబర్ధస్త్ అప్పారావు ని ఘనంగా సన్మానించారు. ప్రజా పాలన పేపరు చేత పట్టుకొని స్థానిక విలేఖరి సోమేశ్వరరావు ద్వారా ప్రజ లకు ప్రదర్శించారుఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజన ల్ మేనేజర్ కృష్ణ వర్ధన్ రెడ్డి, మోటివేటర్ సుబ్బారెడ్డి ,బ్రాంచ్ మేనేజర్ హరేరామ శ్రీధర్, యూనిట్ మే నేజర్ లు వరలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, సిబ్బందిమధు,రాధాకృ ష్ణ, రాము లైఫ్ మిత్ర లు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన టి డిపి జాతీయకోశాధికారి శ్రీరాంరాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి మం డలపరిధిలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గల జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అతి దగ్గరలో గల గ్రీ న్ టెక్ కెమికల్ ఫ్యాక్టరీ నుండి వచ్చే దుర్వాసనకు వి ద్యార్థులు వాంతులు, తలనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య షేర్ మహ మ్మద్ పేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో క లిసి బుదవారం పాఠశాలలో విద్యార్థులను పరామ ర్శించి అనంతరం పాఠశాలకు దగ్గరలో ఉన్న కెమికల్ ప్లాంట్ ను పరిశీలించారు. బోర్ లోని వాటర్ వాసన వ స్తుంది, రాత్రిపూట నిద్రపోవడానికి కూడా తీవ్ర ఇబ్బం ది పడుతున్నామని గ్రామస్తులు తాతయ్యకి వివరిం చారు. దీనిపై గ్రామస్తులు స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే క్లోజ్ చేస్తామని హామీ ఇచ్చా రు కానీ ఇంతవరకు ఆ సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్ర జలు నివసించే ప్రాంతానికి దగ్గరలో గ్రీన్ టెక్ ఇండస్ట్రీ ను ఏర్పాటు చేసి యాజమాన్యం వారి ఇష్ట రాజ్యంగా పొల్యూషన్ విపరీతంగా వదులుతున్నారు దీనివలన గ్రామంలోని ప్రజలు, దగ్గరలో ఉన్న పాఠశాల విద్యార్థు లు, వ్యవసాయ రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయం మీద విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ ప్రజల నుంచి సంతకాలు సేకరించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అధికా రులు దీనిపై చర్యలు తీసుకోకపోతే గ్రీన్ టెక్ ఇండస్ట్రీ ని మూసెంతవరకు గ్రామస్తులతో కలిసి పోరాటం చే స్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో గ్రామ ప్రజ లు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆసుపత్రులలో భోజనం పెండింగ్ బకాయిలను చెల్లించాం: జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర



అమలాపురం:నవంబర్23 ప్రజాపాలన ప్రతినిధి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గత కొంతకాలంగా 11 ఆసుపత్రు లలో అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం సరఫరా చేసే గుత్తేదారులకు పెండింగ్ బకాయిలను జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ఉన్నతాధికారులతో సంప్రదించి చెల్లించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈరోజు బుధవారం ఆయన స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు భోజన ఏర్పాట్లు, ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు సరళిని, పరిసరాల పరిశుభ్రత వంటశాల ప్రసూతి విభాగం వార్డులలో రోగులు ఏఏ రోగాలతో ఆసుపత్రిలో జాయిన్ అయ్యారన్న విషయాలపై ఆరా తీశారు. భోజనం తాజాగా వండి వడ్డిస్తున్నది లేనిది భుజించి రుచి నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులకుభోజనాన్ని వడ్డించారు గుత్తేదారుడు రూపేషుకు రోజు ఇదేవిధంగా మూడు పూటలా అల్పాహారం మధ్యాహ్నం రాత్రి భోజనాలు సరఫరా చేయాలని సూచించారు. భోజనం ఏర్పాట్లుకు సంబంధించిన గుత్తేదారులు నిరం తరాయంగా రోగులకు ఇబ్బంది లేకుండా భోజనం ఏర్పాట్లు కొనసా గించాలని ఆయన సూచించారు నిర్దేశిత మెనూ ప్రకారం ఆహార పదార్థాలు తయారు చేసి రోగులకు తాజాగా సరఫరా చేయాలన్నారు. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు పెండింగ్ బకాయిలు రూ.13 లక్షలు చెల్లించడం జరిగిందని తెలిపారు. రోగులను వారి బంధువులను ఆయన ఆప్యాయంగా పలకరించి ఏఏ వ్యాధులు మూలంగా ఎంత కాలంగా ఆసుపత్రిలో ఉంటున్నది ఆరా తీశారు ఆసుపత్రి స్థితిగతులపై ఆరా తీసి వార్డులలో చికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించి ఆరోగ్య స్థితిగతులు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడుప్రత్యేకదృష్టి సారించి డెలివరీ తేదీలు ముందుగా ప్రకటిస్తూ తదనుగుణంగా సుఖప్రసవాలు నిర్వహించుకునేలా తోడ్పాటు నందించాలన్నారు. రక్త నిధి కేంద్రం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తానందించి పునర్జన్మను ప్రసాదించాలని ఆయన వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసర వాతావరణాన్ని మరుగు దొడ్ల వంటశాల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచాలని వంటశాలలో వార్డులలో పనికిరాని వస్తువులు ఉండకుండా జాగ్రత్తలు మెలకువలు పాటించాలన్నారు. ప్రతి రూములో డస్ట్ బిన్నులు లేకుండా ఒక ఫ్లోర్ కు ఒకే చోట పెద్దగా డస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ ను బలోపేతం చేస్తూ పర్యావరణ పరంగా పరిసరాల పరిశుభ్రతను పాటిం చాలన్నారు. ఆసుపత్రుల పర్యవేక్ష ణ అధికారులు మండల తాసిల్దార్ల సమన్వయంతో ఆసుపత్రులలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు గైకొనాలని ఆదేశించడం జరిగిందన్నారు. వంటశాల నిర్వహణను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారిని పద్మశ్రీ రాణి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ని సి హెచ్ వి భరత లక్ష్మి ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ శంకర్రావు గైనకాలజిస్ట్ లు డాక్టర్ మౌనిక డాక్టర్ ఆర్. సుప్రియ స్థానిక తహసిల్దార్ పి శ్రీ పల్లవి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపరభగీరథుడు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాప్ ఆవిర్భావ వేడుకలు!



పల్నాడు జిల్లా: నరసరావుపేట. నవంబర్ 23. (ప్రజా పాలన ప్రతినిధి 23)జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న "జాప్" ఆవిర్భవదినోత్సవం సందర్భంగా గత సంవత్సరం మరణించిన సీనియర్ కెమెరామెన్ మురళీ జ్ఞాపకార్థం వారి కుటుంబానికి బియ్యం,నిత్యవసర సరుకులను జాప్ రాష్ట్ర కార్యదర్శి "కల్లుపల్లి సురేంధర్ రెడ్డి ,జాప్ చిత్తూరు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్.ఆర్. ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమణ యాదవ్ సహకారంతో అందివ్వడం సంతోషంగా ఉందన్నారు.జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాప్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిరుపతిలో జాప్ రాష్ట్ర కార్యదర్శి సురేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కేట్ కటింగ్ చేయడం జరిగడం..మన రాష్ట్రంలో నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జాప్ సభ్యులకు,రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన పున్నంరాజు, యుగంధర్ రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ..ఫోటోగ్రాఫర్ మురళీ కుటుంబానికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులను అందించిన ఆర్.ఆర్ పౌండేషన్ రమణ యాదవ్ కి ప్రత్యేక అభినందనలన్నారు.జాప్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాప్ నాయకులకు తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాలచంద్ర శుభాకాంక్షలు తెలియజేస్తూ..అభినందనలు తెలిపారు.జిల్లా జాప్ ఉపాధ్యక్షుడు విజయసంకల్పం ప్రసాద్ మాట్లాడుతూ మంచి లక్ష్యంతో జర్నలిస్టుల సమస్యలపై అనుక్షణం ముందుండి సహకరించే మాకు అపరభగీరదుడుగా చిత్తూరు జిల్లా కు చెందిన రాయలసీమ ఆణిముత్యం కల్లుపల్లి సురేంధర్ రెడ్డి జన్మించడం సంతోషకరంగా ఉందన్నారు.ఏ సందర్భంలోనైనా సమస్యని లేదా సలహా కోసం కాల్ ద్వారా లేదా మెసేజ్ ద్వారా తెలిపినా వెంటనే స్పందించి సలహాలు–సూచనలిచ్చి ఆత్మధైర్యాన్నిచ్చి ఓ భరోసా కల్పించే వారే జర్నలిస్ట్ కల్లుపల్లి సురేంధర్ రెడ్డి అన్నారు.నా శ్రేయోభిలాషికి అనారోగ్యం కారణంగా అత్యవసరమై జాప్ ఆవిర్భావ దినోత్సవానికి రాలేకపోతున్నానని రాష్ట్ర,జిల్లా పెద్దలకు,తోటి జర్నలిస్టు మిత్రులకు విన్నవించుకుంటున్నానని తెలిపారు.స్వతహాగా మాటలు తక్కువ చెప్తూ..చేసే కార్యంలో జాప్ రాష్ట్ర కార్యదర్శి సురేంధర్ రెడ్డి సలహాలతో ప్రతి కార్యక్రమాన్ని జాప్ అధ్యక్షులు విజయ్ కుమార్ చేస్తూ..దాతలచే సహకారం చేయిస్తూ విజయవంతం చేస్తుండడం చాలా గర్వకారణమని..వీరిలాగా ప్రతి ఒక్క జాప్ సభ్యులు కూడా తమవంతు చేతనైన సహాయం,సహకారం మరణించిన నిరుపేద జర్నలిస్టులకు తలోచ్చేయి వేసి అందిద్దామని చిన్న విజ్ఞప్తిగా తెలియజేస్తున్నానాని తెలిపారు.

# భావి శాస్త్రవేత్తలకు బాటలు వేసే వైజ్ఞానిక ప్రదర్శన

### పేరాల హైస్కూల్లో సన్నాహక వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

### ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్న విద్యార్థులు

### అలరించిన విద్యార్థుల వినూత్న ప్రయోగాల ప్రాజెక్టులు



చీరాల, నవంబర్ 23, ప్రజాపాలన : విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసి, భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు,విద్యాశాఖ ప్రతి యేటా వైజ్ఞానిక ప్రదర్శనను, నిర్వహించడం అభినందనీయమని, మున్సిపల్ కమిషనర్ పి.ఏసయ్య అన్నారు.జిల్లా విద్యాశాఖ, జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించేందుకు, సన్నద్ధమవుతోన్న వేళ, దానికి సన్నాహకంగా, పేరాల ఆంధ్రరత్న పురపాలక పాఠశాల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనని, మున్సిపల్ కమిషనర్ ఏసయ్య బుధవారం ప్రారంభించారు. విద్యార్థులు వారి ఆలోచనలకు, పదునుపెట్టి, కొత్త కొత్త ఆవిష్క రణలను, రూపొందించాల్సిఉంటుందని అన్నారు. కరోనామహమ్మారి కారణంగా, ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించే అవకాశం లేకపో యిందని, రెండేళ్లుగా ఆన్‌లైన్ ద్వారానే, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించామని, బాపట్ల జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి తెలియజేశారు. ఈ యేడాది ప్రత్యక్షంగా ప్రదర్శనను నిర్వహించేందుకు, విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. విద్యార్థులు చేసిన ఆవిష్కరణ లను ప్రదర్శించారు. పర్యావరణం,ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణానికి సంబంధించిన అంశాలు, గణితం, సమాచార, కమ్యూనికేషన్ టెక్నా లజీలో ప్రగతి, ప్రస్తుత ఆవిష్కరణలతో, చారిత్రక అభివృద్ధి, తదితర పలు అంశాలలో ప్రాజెక్టులు రూపొందించారు. సైన్స్‌లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శన లు ఆలోచింపచేసాయి. తమ ప్రతిభను, సృజనా త్మకతను తెలియజేసేలా, విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రయోగాల ప్రాజెక్టులు, ఆహు తులను అలరించాయి. భావి శాస్త్రవేత్త లను తీర్చిదిద్దేందుకు, వైజ్ఞానిక ప్రదర్శన బంగారుబాట లాంటిదని, పలువురువక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్, సైన్స్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్,గాంధీ, శ్రీనివాస్, యలమందేశ్వరరావు, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవనిభానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాల ద్వారా రైతులకు చేయూత: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి





చీరాల, నవంబర్ 23, ప్రజాపాలన : వడ్డీ లేని రుణాలను అవసరమైన రైతులకు అందజేసి,వారికి చేయూతను అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, వ్యవసాయ సలహా మండలి (ఆర్. బి.కె.)చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం కావూరి వారి పాలెం పంచాయతీ, ఆర్.బి.కే. కేంద్రంలో ప్రభుత్వం అందజేయ నున్న జీరో వడ్డీ రుణాలపై రైతులకు అవగాహన సదస్సు, సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వారి శ్రేయస్సుయే లక్ష్యంగా,ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో వైసిపిప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆయా సంక్షేమ పథకాలలో భాగంగా, పంట సాగు చేసుకునేందుకు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరైతులకు, వడ్డీ లేకుండా రుణాలు అందజేయాలని నిర్ణయించుకుందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణాలు జమ చేయనున్నారన్నారు. రైతుల వివరాలు ఆర్.బి.కెలలో ఉన్నాయని, ఎవరైనా రుణాలు పొందని యెడల, తమ తమ బ్యాంకులలో సరిచూసుకోవాలని సూచించారు. ఇతర పూర్తి వివరాలకు,రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించవచ్చని తెలియజేశారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా స్థిరపడాలన్న ముఖ్యమంత్రి జగన్ ఆకాంక్షను నిజం చేయాలని విజ్ఞప్తి చేశారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరైతు ఆర్థికంగా స్థిరపడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందేలా, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ఆయన తనయుడు వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్‌బాబు విశేష కృషి చేస్తున్నారని,ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి గుర్తు చేశారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి ఆర్బికే చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఆర్.బి.కె అధికారిణి ఏమేలియా, ఆర్ బి కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## గురుకుల పాఠశాలను సందర్శించిన ప్రభుత్వవిప్, శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ%శీ% లోని 27వ వార్డు నందు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ప్రభుత్వవిప్, శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను సందర్శించిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర గురుకుల పాఠశాల నందు వసతుల కల్పన,విద్య,భోజన వస తి,విద్యార్థుల హాజరు తదితర అంశాలను ప్రతి రోజు పరిగణలోకి తీసుకోవాలని అన్నారు,పాఠశాలలో వి ద్యార్థుల వసతుల కల్పనపై ఇతర అంశాలపై పరిశీ లించి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు,వి ద్యార్థు లకు నాణ్యమైన విద్యతో పాటు సదుపాయాలు క ల్పించాలి అని తెలిపారు,ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం మనబడి నాడు-నేడు పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.అనంతరం త్వరలో నూతనంగా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ప్రారంభించడం జరు గుతుందని తెలిపారు,రాష్ట్రంలో అత్యధిక గురుకుల పాఠశాలల ఏర్పాటు, పాఠశాల విద్యా వ్యవస్థను బ లోపేతం చేసేందుకు జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమేష్ బాబు,వార్డెన్ శ్రీనివాసరావు,తదితర ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## జలకళ పథకం ద్వారా బోరు ఏర్పాటు పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ నవంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి మం డలంలోని మునగచర్ల గ్రామంలో వైయస్సార్ జలకళ పథకంలో భాగంగా ఏర్పాటు చేయనున్న బోర్ వెల్ ప నులను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ముందు గా బోరు యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట భూము లకు సైతం సాగునీటిని అందించేందుకు , బీడు భూ ములకు సైతం సాగునీటిని అందించి సస్యశామలం చేయాలనే తలంపుతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ రైతు భరోసా పథకంలో భాగంగా వై యస్సార్ జలకళ పథకాన్ని రూపొందించారన్నారు ఈ పథకం వల్ల ప్రభుత్వమే ఉచితంగా బోర్లు వేయి స్తుందని తెలిపారు , ఉలవచర్ల గ్రామంలో వైయస్సార్ జలకళ పథకం ద్వారా మూడు బోర్లు వేస్తున్నామని , రెండున్నర ఎకరాల నుంచి 5 ఎకరాల లోపు భూమి ఉ న్న రైతులకు పథకం వర్తిస్తుందని తెలిపారువైయ స్సార్ జలకళ పథకాన్ని అర్హులైన రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు , గ్రామ వాలం టీర్ల ద్వారా పాసుపుస్తకం ,ఆధార్ కార్డుతో సచివాల యంలో పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకుల రంగా , గ్రామ నాయకులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు ,తాళ్లూరి భద్రయ్య, శివ నాగేశ్వరరావు ,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు ,రైతులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన మాజీ శా సనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: ప ట్టణంలో గల ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాల ల విద్యార్థులకు సత్యసాయిబాబా 97వ జన్మదినో త్సవం సందర్భంగా సత్య సాయిబాబా వారి జీవిత చరిత్ర పై వ్యాచరచన పోటీలు నిర్వహించారు పట్ట ణంలో శివాలయం వీధిలో శ్రీ సత్య సాయి ప్రశాంతి మందిరము నందు జరిగిన బహుమతుల ప్రధానోత్స వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ జాతీయ కోశాధికారి %డ% మాజీ శాసనసభ్యులు శ్రీ శ్రీ రాం రాజగోపాల్ చేతులమీదుగా గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేయటం జరిగి నదిఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా సేవ సమి తి సభ్యులు పాల్గొన్నారు

## కె.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పారశాల నందు సైన్స్ ఎగ్జిబిషన్



పెనుగంచిప్రోలు నవంబర్ 23 ప్రజాపాలనప్రతినిధిపా ఠశాల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో భాగంగా కెవిఆర్ జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం నాడు వి ద్యార్థులు తమ నమూనాలను, ప్రయోగాలను ప్రద ర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు కె జలజ ఎగ్జిబి షన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థి ద శలో పరిశీలన, పరిశోధన ముఖ్యమని ఆమె తెలిపా రు. వీటిలో ఐదు నమూనాలను ఎంపిక చేసి మండల స్థాయికి పంపనున్నట్లు సీనియర్ సైన్స్ ఉపాధ్యాయు లు పొదుగు శ్రీనివాసరావు, సంధ్యారాణి, కోటేశ్వరరా వు, సత్యనారాయణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, సునీల్, నిరంజన్, కాంత, ధనలక్ష్మి , కమల, విద్యార్థులు ఉత్సాహంగా పా ల్గొన్నారు.

# మహిళల పట్ల వైసిపి నేతల తీరు ఆక్షేపనీయం



నరసాపురం, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :ముస్లిం మైనారిటీ వర్గాల, మహిళల పక్షపాతినని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన నరసాపురం పర్యటనలో ముస్లింలు మరియు మహిళల పట్ల ప్రవర్తించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని పశ్చిమగోదావరి జిల్లా తెదేపా మైనార్టీ సెల్ కన్వీనర్ ఎండి మహబూబ్ అలీ ఖాన్ తీవ్రంగా ఖండించారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో బుధవారం పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ మౌలాలి ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మహబూబ్ అలీ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరసాపురంలో ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా నల్ల చున్నీలు, బుర్కాలను ధరించి సభకు వచ్చిన మహిళలను వైసీపీ నేతలు వాటిని తీసివేసి సభలో పాల్గొనమనడం దారుణమైన సంఘటనని దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి మౌలాలి ఖాన్ మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షనేతగా పాదయాత్ర చేసినప్పుడు అడ్డురాని నల్ల చున్నీలు, బురఖాలు మహిళలు ఇప్పుడు ధరిస్తే అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. తెదేపా నేత షానవాజ్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నరసాపురం పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నేతలను నిర్బంధించారని, ఇక్కడి ప్రజలను అధికారులు, వైసీపీ నేతలు తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని వ్యాపారులను వ్యాపారం చేసుకోకుండా వారిని అవస్థలకు గురిచేయడం మంచి పద్ధతికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాజహాన్, పాలకొల్లు నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె షీలార్, పార్టీ నేతలు ఎండి బడావలి, ఎస్కే ఖాజా, ఎండి అక్తర్, ఎస్.కె కమరుద్దీన్, ఎస్ కే మీరాషరీఫ్ (పీఎంపీ), షాబాజి షరీఫ్, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భవాని మృతి కేసు విచారణలో పోలీసులు వైఫల్యం: పిట్ట వరప్రసాద్



అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతి కార్యదర్శి రోడ్డ భవాని ఆత్మహత్య కేసులో పూర్తి విచారణ చేసిన విదవ వరసాల సత్యనారాయణ, యర్రంశెట్టి నాగరాజు, ముత్తాబత్తుల నూరిబాబులను అరెస్ట్ చేశామని అప్పటిలో జిల్లా ఎస్పి సుధీర్ కుమార్ రెడ్డి స్థానిక ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం తెలిపిన విషయం తెలిసినదే. అయితే ఆ కుటుంబానికి తగిన న్యాయం జరగలేదని ప్రజాసంఘాలు తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టాయి. అయినప్పటికీ ప్రభుత్వంలో ఆ కుటుంబా నికి సరైన న్యాయం జరగలేదని, అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని చేపట్టారు.అయితే బుదవారం నేటికీ 83 రోజులు పూర్తి చేసుకున్న తరుణంలోఆర్.పి.ఐ జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్ దీక్షా శిబిరాన్ని సందర్శించారు.ఈకార్యక్రమంలో బాగంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఈరోజు బుధవారం ఆయన మాట్లాడుతూ..భవాని ఆత్మహత్యకు కారకుడైన దంగేటి రాంబాబును ఎఫ్ఐఆర్లో ముద్దాయిగా చేర్చినప్పటికీ చార్జిషీట్ లో పేరు తొలగించడం పోలీసులు వైఫల్యం అన్నారు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి దంగేటి రాంబాబును విచారణను ఏకపక్షంగా చేసి నిందితుడుకు కొమ్ము కాశారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ వ్యతిరేక ప్రభుత్వమని భవాని కేసు ద్వారా మరోసారి రుజువైందన్నారు , భవాని మృతి కేసు విషయంపై కలెక్టర్ హిమాన్షు శుక్లా ను కలిసామని కేసు పునర్విచారణ చేయమని కోరమన్నారు. ఆర్ పి ఐ. మృతిరాలు భవాని కుటుంబా న్యాయపోరాటానికి అండగా ఉంటుందన్నారు. భవాని న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 83వరోజుకి చేరుకున్నాయి . ఈరోజు బుధవారందీక్షకు మద్దతు తెలిపిన వారిలో ఆర్ పి ఐ జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్ , నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ ,మాజీ సర్పంచ్ వెన్నటి సత్యనారాయణమూర్తి, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కొండా దుర్గారావు, వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ ,మెండి దేవిడ్,సాపే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం 13వ సచివాలయం పరిధిలోని 27,28 వార్డుల లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉ దయభాను నిర్వహించి ప్రభు త్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధి దారులకు వివరిస్తూ వారికి ఇతర సమస్య ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని అధికారుల సమక్షంలో వారి సమస్య ల ను పరిష్కరిస్తున్నారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా జగ నన్న పాలన నడుస్తుందని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని,రాబోయే రోజుల్లో తామంతా జ గన్మోహన్ రెడ్డి గారికి అండగా ఉంటామని తెలిపారు అని అన్నారు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలే కీలకపాత్ర పోషించారని ,అందు కే వారి అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపా రు, గత చంద్రబాబు హయాంలో డ్వాక్రా మహిళలకు రు ణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి ఉన్న బం గారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టుకోమని అధికారం లోకి వచ్చిన తర్వాత వారిని నట్టేట ముంచారని తె లిపారు,కానీ జగనన్న పరిపాలనలో ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసి వారిని ఆదుకొని విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగా పురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హాఫీ జున్నిసా ఫిరోజ్ ఖాన్,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాం త్ బాజీ,యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భ వా ని ప్రసాద్,వార్డు కౌన్సిలర్లు మోరే రామారావు బాబి,వ ట్టెం మనోహర్,పిట్ల హనుమంతరావు,షేక్ రఫీ, గుంజ ఆశీర్వాదం,షేక్ వలీ,శేషం వీరబాబు,మద్దెల సీతారా ములు, కోటి రామకృష్ణ,సోమవరపు సాంబశివరా వు ,వివిధ గ్రామాల నాయకులు అధికారులు సచివాల యం సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి విశేష కృషి:ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని 4 వ వార్డు పరిధిలో గడపగడపకు మన ప్ర భుత్వం కార్యక్రమంలో భాగంగాశాసనసభ్యులు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావుబుధవారం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథ కాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తెలు సుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకా రంతో పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామని , ముఖ్యంగా పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి సారిం చి రూ.15 కోట్లతో డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టడం జ రిగిందని తెలిపారు , అదేవిధంగా పట్టణంలో సిసి రో డ్ల నిర్మాణాలతో పాటు కాలనీలలో ఉన్న మట్టి రోడ్ల అభివృద్ధికి గ్రావెల్ తో రోడ్ల అభివృద్ధికి చర్యలు చేప ట్టామన్నారు , పట్టణంలో ప్రజల సౌలభ్యం కోసం నూ తనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణం పూర్తయిందని త్వరలోనే వాటి ప్రారంభోత్సవం కూడా చేస్తామన్నారు , అదేవిధంగా వార్డులలో తాగునీటి స రఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దృష్టిసారించి తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపా రు , గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భా గంగా ప్రజలు తెలిపిన సమస్యలను కూడా ప్రాధాన్య త క్రమంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టా మ న్నారుఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిష నర్ డాక్టర్ జయరామ్ , కౌన్సిలర్ మారం అమరయ్య ,కౌన్సిల్ సభ్యులు ,కోఆప్షన్ సభ్యులు ,ఏఈ ,వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు .

## భీమిలి బీచ్ లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 23 : భీమునిపట్నం బీచ్ లో జోనల్ కమీషనర్ ఎస్.వెంకటరమణ,సి.ఐ కె.లక్ష్మణమూర్తి,ఎస్.ఐ హరీష్, ఎస్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసారు. “ఇచ్చట సముద్ర స్నానాలు చేయుట ప్రమాదకరం.సందర్శకులు సముద్రంలోనికి దిగరాదు” ఇటీవల సముద్రంలోస్నానానికి దిగిన ముగ్గురు కుర్రవాళ్ళు చనిపోయారు” అని బోర్డు పై కన్పించేవిధంగా ఈ బోర్డును అమర్చారు. ఈ సందర్భంగా సి.ఐ లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ ఇటీవల ఎందరో యువకులు సముద్ర స్నానాలకు దిగి మృతి చెందారనీ, ఈ వారం కాకముందే ఇద్దరు విద్యార్థులు సముద్రంలో గల్లంతైన సంఘటన అందరికీ తెలిసిందేననీ చెప్పారు. ఇంకా ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ఈ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బోర్డును చూసి చాలామంది లోపలికి వెళ్ళడానికి భయపడతారనీ చెప్పారు.

## భగవాన్ సత్య సాయి బాబా 97వ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ నవంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని శ్రీ సత్య సాయి నిలయంలో భగవాన్ సత్య సాయిబాబా వారి 97 వ జన్మదిన వేడుకలను గత నాలుగు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు,బుధ వారం చివరి రోజు సందర్భంగా నిర్వహించిన జ్యోతి ప్రజ్వలన మరియు కేక్ కటింగ్ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమా ర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్సీ మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి జన్మది నోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నా రు ,శ్రీ సత్య సాయి నిలయ అభివృద్ధికి గతంలో ప్రక టించిన రూ.5 లక్షల విరాళాన్ని అందజేశానని , ఆల య అభివృద్ధికి మరో రూ.3 లక్షలు అందజేస్తానని హా మీ ఇచ్చారు ,ఎంతో భక్తి శ్రద్ధలతో - సేవాతత్పరతతో శ్రీ సత్య సాయి సేవ సమితి వారు విద్యార్థులకు ,మ హిళలకు ,పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు ని ర్వహించడం అభినందనీయమన్నారు , ఒకవైపు ఆ ధ్యాత్మిక భావనతో - మరో వైపు సేవాగుణంతో పలు వురికి సహాయపడటం అద్వితీయమని , బాబా ఆలో చనలను- ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో శ్రీ సత్యసాయి సేవాసమితి వారు అద్భుత రీతిలో కృషి చేస్తున్నారని కొనియాడారు అనంతరం ఎమ్మెల్సీని స త్య సాయి సేవ సమితి వారు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారుఈ కార్యక్రమంలో సత్యసాయి కమిటీ సభ్యులు వాసుదేవరావు , రవీంద్రరాజు , సంగ మేశ్వర రావు బొందలపాటి నరసింహారావు తుర్లపాటి కోటేశ్వరరావు ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా కొవ్వలి ఫౌండేషన్



నరసాపురం, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :అరుదైన వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి కొవ్వలి ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధితునికి ఆర్ధిక కొంత ఆర్ధిక సహాయం మరియు చికిత్స నిమిత్తం మందులను అందజేసి మరొకసారి తమదాతృత్వాన్ని చాటుకున్నారు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు. పట్టణంలోని 15 వ వార్డు పీచుపాలేనికి చెందిన గుంటూరు వెంకట చంద్రరావు గత కొద్ది కాలంగా వెన్నెముక్క విరిగి నరాలు పనిచేయక అరుదైన వ్యాధితో బాధపడుతున్నారు. స్నేహితుల ద్వారా విషయం తెలుసుకున్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు చంద్రరావుకు ఇటీవల ఆర్ధిక సహాయంతో పాటు చికిత్స నిమిత్తం వైద్య సామాగ్రిని కూడా అందించారు. బుధవారం కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ జయలక్ష్మి శ్రీధర్ చంద్రరావుకు చికిత్స నిమిత్తం నెలకు సరిపడా మందులను అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ చంద్రరావు ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికపుడు తెలుసుకుంటున్నామని దీనిలో భాగంగా ఈరోజు చంద్రరావుకు మందులు అందించామని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్య సేవలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు అద్దగళ్ళ సీతయ్య, సంకు భాస్కరనాయుడు పాల్గొన్నారు.

## ప్రతీఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

నరసాపురం, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : భారత ఎన్నికలసంఘం అదేశానుసారం ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని సదరు ఓటర్ల జాబితా బూత్ లెవల్ అధికారుల వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఎండిఓ కార్యాలయం, మునిసిపల్ కమిషనర్ కార్యాలయం, తహశీల్దారు, మరియు సబ్ కలెక్టరు కార్యాలయాలలో అందుబాటులో ఉంటుందని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు ఓటర్ల జాబితానందు కొత్త ఓటర్లను నమోదు చేయుట, తొలగించుట మరియు సవరణలు ఉన్నచో డిసెంబరు 8వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకొనవచ్చని మరియు జనవరి 1 2023 నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ. ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను నమోదుచేయుట, తొలగించుట మరియు సవరణలు చేసుకొనుటకుగాను బూత్ లెవెల్ అధికారులవద్ద గాని లేదా తహశీల్దారు కార్యాలయంలో గాని లేదా ఆన్లైన్ ద్వారా ఓటర్ హెల్ప్ లైన్ ఎన్.వి.ఎస్.పి పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు.

## కలెక్టర్ బంగ్లా పనులను పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా నరసరావుపేటలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న కలెక్టర్ బంగ్లాను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం ఉదయం పరిశీలించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాటి కలెక్టర్ పెద్ద చెరువు బైపాస్ రోడ్డులో ఉన్నా ప్రభుత్వ భవనంను నూతనంగా ఏర్పాటు అయిన పల్నాడు జిల్లా కలెక్టర్ బంగ్లా క్యాంప్ కార్యాలయానికి కేటాయించారు. మరమ్మతు పనులను రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలోచేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేశారు. సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీర్ రాజా నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర, మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస ముగింపు వేడుకలు



ప్రజాపాలన ప్రతినిధి (నవంబర్21): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం లో బుధవారం కార్తీక మాస ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో పలు గ్రామాల్లో గల ఆలయాలను భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్దానిక చెరువుకట్ట సెంటర్లో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కార్తీక మాస ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా ,అందంగా అలంకరించి విశేష, సహస్రనామ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు ఆలయకమిటీసభ్యులు తీర్ధప్రసాదములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, గ్రామస్తులు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్యకు నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా వాసవి సేవా సమితి సమైక్య వ్యవస్థాపకులు గురు పెద్దన్న



పలనాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత డాక్టర్ కొణిజేటి రోశయ్యలి (తిథి ప్రకారం) లిప్రథమ వర్ధంతిలి సందర్భంగా.. హైదరాబాద్ లో కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య స్వగృహం నందు జరిగిన వర్ధంతి కార్యక్రమంలో లిపలనాడు జిల్లా వాసవి సేవా సమితి సమాఖ్యలి వ్యవస్థాపకులు లిచీతిరాల గురు పెద్దన్న పాల్గొని రోశయ్య గారిలి చిత్రపటానికి లిపూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.లి అనంతరం వారు మాట్లాడుతూ పెద్దాయన మాకు అత్యంత ఆప్తులు లిమార్గదర్శకులు అనిలి వారి సేవలు ఎనలేనివని, ఉన్నత విలువలతో కూడిన లివారి సంపూర్ణ జీవితం మా అందరికీ ఎంతో ఆదర్శనీయమనిలి కొనియాడారు ఈ సందర్భంగా లిపలనాడు జిల్లా వాసవి సేవా సమితి సమాఖ్యలి ఆధ్వర్యంలో తయారుచేయించిన కొణిజేటి రోశయ్య పేరు మీద 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను మరియు చేతి సంచులనులి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో... కొణిజేటి రోశయ్య కుమారులు శివ , మూర్తి , మానవహక్కుల కమిషన్ మాజీ ఛైర్మన్ కాకుమాను పెద్దపేరిరెడ్డి , వాసవి హాస్పిటల్ ఛైర్మన్ గంజిరాజమౌళిగుప్తా , వాసవిసత్రసముదాయముల అధ్యక్షులు దేవకి వేంకటేశ్వర్లు , జిల్లా సామాఖ్య సభ్యులు తడువాయి రామకృష్ణ, దేసు వెంకట రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న సాధారణ సమావేశం



నూజివీడు నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గం పరిధిలోని ఆగిరిపల్లి మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం ఈనెల 25వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్లు ఎండిఓ డి సుహాసిని తెలిపారు. ఆగిరిపల్లి లో ఎండిఓ డి సుహాసిని బుధవారం మాట్లాడుతూ ఎంపీపీ గోళ్ళ అనూష అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలు, ప్రతిపాదనలు సభ్యుల చర్చలతో సమావేశం ఉంటుందని తెలిపారు. సభ్యులంతా తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరు కావాలని సూచించారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పెండింగ్ లో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తు చేయాలి: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి.): పెండింగ్ లో ఉన్న కేసులను దర్యాప్తు వేగవంతం చేయాలి అని పలనాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అక్టోబర్ - 2022 నెలకు సంబంధించి జిల్లా పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ పోక్సో కేసుల విచారణ సమయంలో మహిళా పోలీస్ అధికారి తప్పనిసరిగా ఉండాలి.ఆ సమయంలో సదరు అధికారి యూనిఫార్మ్ లో ఉండకూడదని , ఏదైనా కేసుల్లో జువైనల్స్(మైనర్ల)ను విచారించవలసివస్తే వారిని పోలీస్ స్టేషన్ కు బయట మాత్రమే విచారించాలని అన్నారు. మహిళలను రాత్రి సమయాలలో పోలీస్ స్టేషన్లకు పిలిపించరాదు.ఒకవేళ వారిని విచారించవలసి వస్తే తప్పనిసరిగా విచారణ సమయంలో మహిళా ఎస్సై లేదా కానిస్టేబుల్ ఉండాలని అన్నారు.%ూజ/ూ% కేసుల విచారణ సమయంలో విచరణాధికారి బాధితులతో నేరుగా మాట్లాడాలని, అవసరమైతేనే తప్ప విచారణ పేరుతో ఎవరిని పోలీస్ స్టేషన్లకి పిలిపించరాదని అన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలో తప్పనిసరిగా %జజుఎ% కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గ్రేవ్%ఱ% నాన్ గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 %జతీూ.జ% కేసులు, పెండింగ్ లో ఉన్న మిగిలిన కేసులు,ఎన్ఫోర్స్మెంట్ వర్క్,విజిబుల్ పోలీసింగ్ మొదలగు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించినారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, కేసుల్లో పురోగతి, నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తుల తీరు తెన్నులు మొదలైన అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి, ఆయా కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సిడి ఫైల్స్ లో సక్రమంగా పొందుపరచుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా %ఖ×% కేసులను తగ్గించుకోవాలని, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు మరియు పోక్సో కేసులలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, తగిన సాక్ష్యాధారాలతో నేరస్తులకు శిక్ష పడే విధంగా చేయాలని తెలుపుతూ, ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి దోహదపడే కీలక మెళకువలను అధికారులకు వివరించారు.ఇళ్లల్లో పగలు మరియు రాత్రి సమయాలలో జరిగిన దొంగతనాల పట్ల దృష్టి సారించి, సదరు నేరాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిందితులను త్వరగా పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేయాలని, చీటింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, దొంగతనాలు, దోపిడీలు తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాలపై దృష్టి సారించి,ఆ గ్రామాలను తరచూ దర్శిస్తూ,ఆ గ్రామంలోని పరిస్థితులను,పాత నేరస్తులు,రౌడీ షీటర్లు మరియు అనుమానాస్పద వ్యక్తుల కొత్తగా కదలికలపై నిరంతరం నిఘా పెట్టి,శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా,ఫ్యాక్షన్ గొడవలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ,రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులను,వేగ నియంత్రికలను ఏర్పాటు చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాల కట్టడికి నిఘా వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని, సైబర్ నేరాలు, దిశ యాప్ వినియోగం, మహిళల చట్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని, కమ్యూనిటీ పోలీసింగ్, ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణ రాహిత్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీచేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీలు జి . బిందుమాధవ్ ఐపీఎస్ (అడ్మిన్ ),రామచంద్ర రాజు (ఏఆర్ )లు,నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల డిఎస్పీలు విజయ భాస్కరరావు ,విజయభాస్కర రెడ్డి ,జయరాం ప్రసాద్ ,దిశా డిఎస్పీ రవిచంద్ర లు,ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ ,సీ ఐ లు , ఆ రై లు , ఎ స్సైలు పాల్గొన్నారు.

## అన్ని ఉపాద్యాయ సంఘాలూ ఏకమై మా సత్తా ఏమిటో చూపిస్తాం



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్. 23.బినిందితునిపై కఠిన చర్యలు తీసుకోకపోతే చలో బోడపాడు నిర్వహిస్తాంబి ఏపీటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి సమాజంలో ఉపాధ్యాయులకు నానాటికి గౌరవం, భద్రత కరువై పోతుందనీ ఏపిటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి ఆవేదన వ్యక్తంచేశారు. అమర్తలూరు మండలం బోడపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పై స్థానిక గ్రామస్తుడు కనగాల వంశి దాడి చేసిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాలను సైతం తుంగలో తొక్కి తూతూ మంత్రంగా స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . బాపట్ల ఎన్జీఓ హెూమ్ లో ఏపిటీఫ్ నేతలతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడారు. కనగాల వంశీ అనే వ్యక్తీ తన భార్యకు ఆయా పోస్టు ఇవ్వాలని స్థానిక ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ను కోరగా అది తన చేతిలో విషయం కాదనీ.. పేరెంట్స్ కమిటీ నిర్ణయమని చెప్పినా వినకుండా నానా దుర్భాషలాడి తోటి ఉపాధ్యాయులు, విధ్యార్ధుల ఎదుటే చేయి చేసుకున్నాడన్నారు. ఈ ఘటనలో జిల్లా ఎస్పీ కి ఈ నెల 14న ఫిర్యాదు చేసినప్పటికి ఇంకా ఉపాధ్యాయునిపై బెదిరింపుల పర్వం కొనసాగుతోందన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గేరా ప్రతాప్ అధికార పార్టీ ప్రజా ప్రతినిధి అనుచరుడు కావడంతో అమర్తలూరు పోలీసులు కేసు నీరు గారుస్తున్నారని అన్నారు. స్వయంగా జిల్లా ఎస్పీ సెక్షన్ 353 కింద కేసు నమోదు చేయమని చెప్పినా ఎఫ్ ఐ ఆర్ లో ఆ సెక్షన్ ఎస్సై చేర్చకపోవడం నిందితుల్ని వెనకేసుకొచ్చినట్టు కాదా అని ప్రశ్నించారు. దాడి జరిగిన నాటి నుంచి సదరు ఉపాధ్యాయుడు భయంతో స్కూలుకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా నిందితులపై కఠిన చర్యలు తీసుకోని పక్షంలో అన్ని ఉపాద్యాయ సంఘాలతో కలిసి చలో బోడపాడు కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

## నూజివీడులో గంజాయి విక్రయిదారుడు అరెస్ట్



నూజివీడు నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న జగన్నాథం పండు(43) ను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి అశోక్ కుమార్ గౌడ్ వెల్లడించారు. నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్నాథం పండు అనే నిందితుని వద్ద నుండి కిలో గంజాయిని స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. గతంలో మూడు గంజాయి కేసులు నిందితుడు జగన్నాథం పండు పై ఉన్నాయని చెప్పారు. వ్యసనాలకు బానిసలైతే జీవితం వ్యర్థంగా మిగులుతుందన్నారు.గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడే ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మత్తులోనే జోగుతుంటారని వివరించారు. ప్రభుత్వము, ఉన్నతాధికారుల ఆదేశాలతో మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా కొద్దిమంది ఇలా వ్యసనాలకు బానిసలు కావడం విచారం కలిగిస్తుందన్నారు. నిందితుడిని పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు వెల్లడించారు. పాత్రికేయుల సమావేశంలో పట్టణ సీఐ ఎంవీ వి ఎస్ఎన్ మూర్తి, పట్టణ ఎస్ఐ వెంకటేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ద్రాక్షారామ గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వేణు



రామచంద్రపురం: రాష్ట్ర బీసీ సంక్షేమం,సమాచార పౌరసంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఈరోజు రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి గడప-గడపకు వెళుతూప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమలాపురంలో లక్ష మందితో మాలల ఆత్మీయ సమ్మేళన మహాసభ



అమలాపురం నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి:జై భీమ్ వేదిక ఆధ్వర్యంలో అమలాపురం లోలక్ష మందితో మాలల ఆత్మీయ సమ్మేళన మహాసభ నిర్వహిస్తున్నారు. 26 తేదీన జరగబోయే మాలల ఆత్మీయ కలయిక ఆహ్వాన ప్రసారం అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ఉన్న22మండలాలలో ఆయా మండల జై భీమ్ ఐక్యవేదిక ధ్వర్యంలో ప్రసారం ముమ్మరం చేశారు. ఈ నెల నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అమలాపురం నియోజకవర్గం అమలాపురం పట్టణ సమీప కామనుగరువు వద్ద మాలల ఆత్మీయ సమ్మేళన జైభీమ్ ఐక్యవేదిక ఏర్పాటు చేస్తున్నారు. అయితే మొదట్లో 20వేల మందిఅంచనాగా ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ వేదికను, ఇప్పుడు సుమారు లక్ష మంది హాజరయ్యే అవకాశం ఉన్నాయి అని, దీనికి అనుగుణంగా సభా వేదిక ప్రాంగణం తీర్చుదిద్దుతున్నామని మాలల ఆత్మీయ సమ్మేళన జై భీమ్ ఐక్యవేదిక నాయకులు బుధవారం సాయంత్రం తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రూరల్ పంచాయతీ పేరూరు గౌతమ్ నగర్ లో ఎక్కువ సంఖ్యలో మహిళలు,మరియు యువతతో ప్రసారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పేరూరు సర్పంచ్ అరుణడేవిడ్, జల్లి.శ్రీనివాస్, ఎం ఎస్ ఎన్, పోలమూరిమణి ,మరియు జై భీమ్ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ మహిళలను భయబ్రాంతులకు గురిచేసిన నగరంపాలెం సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి:ఎమ్మార్పీఎస్ డిమాండ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 23. (ప్రజా పాలన ప్రతినిధి. )మాదిగ మహిళలను భయభ్రాంతులకు గురిచేసిన నగరంపాలెం సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఎంఆర్పిఎస్ డిమాండ్ చేసింది. బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో ఎంఆర్పి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించాయి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిన్న గుంటూరు కలెక్టరేట్ దగ్గర జరిగినటువంటి ఘటన చాలా బాధాకరమని అన్నారు. మాదిగ యువతని రేప్ చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని తెలిపారు . డిఎస్పి స్థాయిలో ఉన్న అధికారులు కేసును దర్యాప్తు చేయాలని అన్నారు. మాపై నగరపాలెం సీఐ అయిన హైమారావు విరోచితంగా మా ఎమ్మార్పీఎస్ నాయకులను మహిళా నాయకులను అసభ్యకరంగా బూతులు తిడుతూ మాపై దాడి చేసిశాడని అన్నారు. అక్కడే ఉన్న మా తోటి మహిళల పై చేతులతో పట్టుకొని తోసేసి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసిన నగరంపాలెం సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ హెచ్చరించారు. కోవెలమూడి సాంబయ్య చౌదరి అరెస్టు చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వకుండా అడ్డుకొని మాదిగ నేతలపై దౌర్జన్యానికీ పాల్పడి నిందితులకు అండగా ఉన్న నగరంపాలెం సీఐ పే కేసు నమోదు చేసి తక్షణమే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి మహిళా నాయకత్వం కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లవరపు బాబు మాదిగ. నరసరావుపేట టౌన్ ఇంచార్జ్ గుండాల నగేష్ మాదిగ. వినుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ చిరుగురి నాగరాజు మాదిగ. రొంపిచర్ల మండల ఇంచార్జ్ నక్కన పుట్టయ్య మాదిగ మండల్ నాయకుడు తాళ్లూరు దేవదానం మాదిగ. నరసరావుపేట టౌన్ నాయకులు బుదాల జానీ మాదిగ. నందిగాం సాగర్ మాదిగ. మధు మాదిగ. రాములు మాదిగ. మోజెస్ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సచివాలయాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



నూజివీడు నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు మండలంలోని పోలసానపల్లి, గొల్లపల్లి, మొర్సపూడి గ్రామాలలోని సచివాలయాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపీడీవో జి రాణి బుధవారం పరిశీలించారు. ఎంపీడీవో రాణి మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో పేదల గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రారంభించని గృహ నిర్మాణ యజమానులకు అవగాహన కల్పించి నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.

# సూపర్ హిట్ సీక్వెల్ లో విలన్ గా స్టార్ డైరెక్టర్



కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఖైదీ సినిమా తమిళంతో పాటు తెలుగు ఇతర భాషల్లో కూడా విడుదల అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు ఖైదీ కి సీక్వెల్ ను రూపొందించే పనిలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఉన్నాడు. ఖైదీ సినిమా చివర్లో సీక్వెల్ ఉంటుంది అన్నట్లుగా ఒక క్లారిటీ ఇచ్చిన విషయం తెల్సిందే. ఖైదీ సీక్వెల్ కు ముందు కమల్ హాసన్ తో విక్రమ్ అనే సినిమాను తెరకెక్కించి ఇండస్ట్రీ హిట్ ను దక్కించుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు దక్కించుకున్న విషయం తెల్సిందే. అందుకే ఆయన దర్శకత్వంలో సినిమా అంటే స్టార్స్ నుండి సూపర్ స్టార్స్ వరకు ప్రతి ఒక్కరు కూడా ఎంతో ఆసక్తిని కలిగి ఉన్నారు. సూపర్ హిట్ విక్రమ్ లో ఖైదీ సినిమా తాలూకు ఇన్ పుట్స్ ను ఇచ్చిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఖైదీ సీక్వెల్ లో విక్రమ్ స్టార్ రోలెక్స్ టీమ్ లోని ఒక కీలక వ్యక్తిని విలన్ గా చూపించబోతున్నాడట. రోలెక్స్ టీమ్ లోని ఆ కీలక వ్యక్తిగా ప్రముఖ దర్శకుడు కమ్ నటుడు అయిన రాఘవ లారెన్స్ కనిపించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఖైదీ 2 లో రాఘవ లారెన్స్ విలన్ పాత్ర ను చేయబోతున్నట్లుగా తమిళ మీడియాలో ప్రముఖంగా కథనాలు వస్తున్నాయి. ఇప్పటి వరకు కొరియోగ్రఫర్ గా.. నటుడిగా.. హీరోగా.. దర్శకుడిగా.. నిర్మాతగా ఇలా ఎన్నో పాత్రల్లో తన బాధ్యతలను నిర్వర్తించిన లారెన్స్ ఖైదీ 2 లో మొదటి సారి పూర్తి స్థాయి నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నాడు.

# బయట హీరోతో అక్కినేని వారి బిగ్ మూవీ



అక్కినేని నాగేశ్వరరావు స్థాపించిన అన్నపూర్ణ స్టూడియోస్ లో ఒకప్పుడు వరుసగా సినిమాలో వస్తూ ఉండేవి. నాగార్జున కూడా ఎక్కువగా సొంత ప్రొడక్షన్ లోనే అప్పట్లో సినిమాలు చేస్తూ ఉండేవారు. కానీ ఆ తరువాత జనరేషన్ మాత్రం ఆ సంస్థలో ఎక్కువగా సినిమాలు చేయడం లేదు. ఈ మధ్యకాలంలో సక్సెస్ రేటు బాగా పడిపోవడంతో నాగ్ కూడా సొంత ప్రొడక్షన్ లో రిస్క్ చేయడం లేదు. కనీసం కొడుకులతో కూడా ఆయన సినిమాలను నిర్మించడం లేదు. నాగ్ ఎంతో నమ్మకంగా అనిపిస్తే గాని ఇన్వెస్ట్ చేయడానికి ముందుకు రావడం లేదు అనిపిస్తోంది. ఒక విధంగా నాగార్జున డబ్బు విషయంలో చాలా జాగ్రత్తగా ఆలోచిస్తాడు అని.. ఆయనది బిజినెస్ మైండ్ చాలా అద్భుతంగా ఉంటుంది అని కూడా చాలామంది చెబుతూ ఉంటారు. అందుకే ఇద్దరి కొడుకులను బయట సంస్థలతోనే లాంచ్ చేయించాడు. అయితే నాగార్జున ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియోస్ లో కొడుకుల కంటే ముందే బయట హీరోతో ఒక బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా చేసేందుకు అగ్రిమెంట్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. అక్కినేని ఫ్యామిలీలో ఇప్పుడు నాగచైతన్య మీడియం రేంజ్ సినిమాలతో వెళుతుండగా అక్కినేని అఖిల్ ఏజెంట్ సినిమాతో మొదటి పాన్ సారి పాన్ ఇండియా వరల్డ్ లోకి అడుగు పెట్టబోతున్నాడు. ఇంకా వీరు అనుకున్నంత స్థాయిలో మార్కెట్ అయితే పెంచుకోలేదు. అయితే తప్పకుండా పాన్ ఇండియా మార్కెట్లోకి నిలదొక్కుకోవాలని మాత్రం అడుగులు వేస్తున్నారు అనిపిస్తోంది. ఇక నాగార్జున కూడా సొంత ప్రొడక్షన్ కు మంచి బ్రాండ్ ఇమేజ్ ఉంది కాబట్టి తప్పకుండా వారితో ఒక బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా చేసే అవకాశం అయితే లేకపోలేదు. అయితే ఇంట్లో ఇద్దరు హీరోలు ఉన్నప్పటికీ కూడా నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్లో మొదటి పాన్ ఇండియా సినిమాను బయట హీరోలతో చేయడానికి ఒప్పుకున్నట్లు క్లారిటీ వచ్చేసింది. ఆ హీరో మరెవరో కాదు. ఇప్పుడు వరుస సినిమాలతో సక్సెస్ అందుకుంటున్న అడివి శేష్. ఈ విషయంలో అతనే అధికారికంగా క్లారిటీ ఇచ్చేసాడు. ఇప్పటికే మహేష్ బాబు జీఎంబి ప్రొడక్షన్లో మేజర్ అనే సినిమాతో ఫ్యాన్ ఇండియా సక్సెస్ అందుకున్న శేష్ ఇప్పుడు నాని ప్రొడక్షన్ లో హిట్ 2 సినిమాతో రెడీ అవుతున్నాడు. ఇక భవిష్యత్తులో అన్నపూర్ణ స్టూడియోస్ లో కూడా ఒక బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా చేయాలని చేయబోతున్నట్లు చెప్పేశాడు. మరి ఈ సినిమాతో నాగార్జున ఎలాంటి రిజల్ట్ అందుకుంటాడో చూడాలి.

# కమర్షియల్ రైటర్ తో నాగ్ బిగ్ ప్లాన్!



అక్కినేని నాగార్జున ఇటీవల కాలంలో మళ్ళీ వరుస డిజాస్టర్ లతో సతమాతమవుతున్నాడు. కొన్నేళ్ల క్రితం సోగ్గాడే చిన్నినాయన సినిమాతో 50 కోట్ల రేంజ్ లో కలెక్షన్స్ అందుకుని తన స్టార్ హోదాను పెంచుకున్నాడు. అయితే ఆ తర్వాత మళ్లీ మన్మధుడు 2 సినిమాతో ఊహించని విధంగా డిజాస్టర్ ఎదుర్కొన్నాడు. ఇక మధ్యలో ఆయన ప్రయోగాలు చేయడం కూడా తగ్గలేదు. ఆ విధంగా చేసిన సినిమాలన్నీ కూడా బెడిసికొట్టాయి. రీసెంట్ గా వచ్చిన ది గోస్ట్ సినిమా కూడా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. ఇక నాగార్జున తదుపరి సినిమాల విషయంలో ఇప్పుడు మరింత ఫోకస్ చేయబోతున్నాడు. అయితే కొత్తవారికి కూడా అవకాశాలు ఇవ్వాలి అని నాగ్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఒక ప్రముఖ రైటర్ కు సినిమా చేయడానికి ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆ రైటర్ మరెవరో కాదు. మొదట జబర్దస్త్ ద్వారా మంచి కామెడీ రైటర్ గా గుర్తింపు అందుకున్న ప్రసన్నకుమార్ అని తెలుస్తోంది. ఇంతకుముందు ఈ రైటర్ సినిమా చూపిస్త మావ నేను లోకల్ హలో గురు ప్రేమ కోసమే.. సినిమాలకు రచయితగా వర్క్ చేశాడు. అతని సినిమాలన్నిటికీ కూడా దాదాపు త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తూ వచ్చాడు. ప్రస్తుతం ఈ కాంబినేషన్లో దమాకా అనే సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రసన్నకుమార్ రైటర్ నుంచి డైరెక్టర్ గా మారాలని అనుకుంటున్నాడు. అందుకే నాగర్జునతో అతను తను మొదటి కథను వినిపించాడట.

# ఆ సినిమాని తిరగేసి తీసినట్టున్నాడే?




వెండితెరపై ట్రాజెడీ ఎండింగ్ తో రూపొంది ఫీల్ గుడ్ సినిమా అనిపించుకున్న వాటిని బాగా గుర్తు పెట్టుకుంటాం. ఆ సినిమా కలిగించే ఇంపాక్ట్ అలా వుంటుంది. దానికి దగ్గరగా ఏ సినిమా వచ్చినా ఇట్టే పట్టేస్తుంటాం. మొన్న చూసిన సినిమాలా వేందే.. అదే కథని తిరగేసి చెబుతున్నారా? అని ఆరా తీయడం మొదలు పెడతాం. ఒక వేళ అదే దర్శకుడు చేసిన సినిమా అయితే ఇంకా లోతుగా ఆలోచించి మళ్లీ అదే కథని తిరగేసి తీసేస్తున్నాడా? అనే అనుమానాలు మనలో మొదలవుతాయి. ఎందుకంటే కథలని తిరగేసి కొత్త కథ అనిపించడంలో మన వాళ్లు దిట్టలు కాబట్టి. గత కొన్నేళ్ల క్రితం హిందీలో మ్యూజికల్ లవ్ స్టోరీగా బ్లాక్ బస్టర్ అనిపించుకున్న మూవీ 'సాజన్'. సల్మాన్ ఖాన్ మాధురీ దీక్షిద్ సంజయ్ దత్ కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీలోని పాత్రలని మార్చేసి తెలుగులో 'అల్లరి ప్రియుడు'గా చేసి కె. రాఘవేంద్రరావు హిట్టు కొట్టిన విషయం తెలిసిందే. తెలుగుకు వచ్చే సరికి హీరోలని హీరోయిన్ లుగా హీరోయిన్ పాత్రని హీరోగా మార్చి తెలియకుండా మ్యాజిక్ చేశారు. ఇప్పుడు అలాంటి మ్యాజిక్ నే సాయి రాజేష్ నీలం చేయబోతున్నాడా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇటీవల జాతీయ స్థాయిలో అవార్డుని సొంతం చేసుకున్న 'కలర్ ఫొటో' సినిమాకు సాయి రాజేష్ నీలం కథ అందించాడు. ఇందులో నల్లగా హీరో ఓ మధ్య తరగతి యువకుడు పెద్దింటి అమ్మాయిని ప్రేమించడం.. ఆ తరువాత తన వాళ్ల కారణంగా మృతి చెందడం వంటి ట్రాజెడిక్ ఎండింగ్ తో రూపొందిన ఈ మూవీ 'ఆహా' ఓటీటీలో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. జాతీయ స్థాయిలో పురస్కారాన్ని కూడా తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఇదే కథని తిరగేసి సాయి రాజేష్ నీలం రూపొందించినట్టుగా కామెంట్ లు వినిపిస్తున్నాయి. ఆనంద్ దేవరకొండ వైష్ణవి చైతన్య జంటగా సాయి రాజేష్ నీలం రూపొందించిన లేటెస్ట్ మూవీ 'బేబీ'. ఈ మూవీ టీజర్ ని తాజాగా రిలీజ్ చేశారు. స్కూల్ డేస్ జ్ఞాపకాలని గుర్తు చేస్తూ సాగే ఓ అందమైన ప్రేమకథగా ప్రశంసలు అందుకుంటోంది. అయితే ఇందులో హీరో హీరోయిన్ ల పాత్రలని మలిచిన తీరు 'కలర్ ఫోటో'నిగుర్తు చేస్తోంది. అంతులో హీరో నల్లగా వుంటే.. ఇందులో హీరోయిన్ ని నల్లగా చూపించాడు. ఇద్దరు ప్రేమలో వుంటే మధ్యలో మరో గొప్పింటి అబ్బాయి ఎంటర్ కావడం.. వంటి సీన్ లు చూస్తుంటే కలర్ ఫోటోని తిరగేసి క్యారెక్టర్ లని మార్చి కొత్త నేపథ్యంలో అదే కథని మళ్లీ తీసినట్టుగా అనిపిస్తోందనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. ఇది ఎంత వరకు నిజం అన్నది తెలియాలంటే ఈ మూవీ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.

# రెండు సినిమాలకే రాజమౌళితో పోలిక..?




టాలీవుడ్ లో యువ దర్శకుడు ప్రశాంత్ వర్మ అద్భుతాలు చేస్తున్నాడు. షార్ట్ ఫిల్మ్ తోనే తన టాలెంట్ చూపించి నానిని ఒప్పించి అ! సినిమా తీసిన ప్రశాంత్ వర్మ ఆ మూవీతోనే తన ప్రతిభ చాటారు. ఇక సెకండ్ మూవీ కల్కి కూడా ఇంప్రెస్ చేసింది. ఆ తర్వాత వచ్చిన జాంబీ రెడ్డి కమర్షియల్ హిట్ అయ్యింది. ఫస్ట్ తెలుగు జాంబి మూవీగా ప్రశాంత్ వర్మ కి మంచి క్రేజ్ ఏర్పడింది. ఇక ఆ క్రేజ్ తోనే ప్రశాంత్ వర్మ ఈసారి ఇండియన్ సూపర్ హీరో మూవీ హనుమాన్ అంటూ ఓ అదిరిపోయే మూవీ చేస్తున్నాడు. రీసెంట్ గా హనుమాన్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూశాక మరోసారి ప్రశాంత్ వర్మ ప్రతిభ గురించి చర్చించుకునేలా చేశాడు. ఇక ఈ టీజర్ రిలీజ్ ఈవెంట్ లో ఆ సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ చేసిన గెటప్ శ్రీను మాట్లాడుతూ ఇండస్ట్రీలో మరో రాజమౌళి అంటూ ప్రశాంత్ వర్మని పొగిడాడు. రాజమౌళి తో పోల్చడమే కొందరిని హర్ట్ చేసింది. తెలుగు సినిమాని ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లి హాలీవుడ్ మేకర్స్ కూడా తెలుగు సినిమా గురించి తన డైరక్షన్ గురించి మాట్లాడుకునేలా చేసిన రాజమౌళితో కేవలం రెండు సినిమాలు తీసిన ప్రశాంత్ వర్మని పోల్చడం ఏంటని జక్కన్న ఫ్యాన్స్.. తెలుగు సినీ లవర్స్ అంటున్నారు. రాజమౌళి స్ఫూర్తితో తను ఈ మూవీస్ చేస్తున్నాడు అంటే ఓకే కానీ అలా కాకుండా ప్రశాంత్ వర్మ మరో రాజమౌళి అనడం మాత్రం కరెక్ట్ కాదు. స్టూడెంట్ నెంబర్ 1 నుంచి ఆర్.ఆర్.ఆర్ వరకు తన ప్రతి సినిమాతో కమర్షియల్ హిట్ అందుకుంటూ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వచ్చాడు రాజమౌళి. అలాంటి రాజమౌళితో పోల్చాలంటే గట్స్ ఉండాలి. ప్రశాంత్ వర్మని గెటప్ శ్రీను రాజమౌళి తో పోల్చడం పై విమర్శలు వస్తున్నాయి. తెలుగులో ప్రతిభ గల దర్శకుల్లో ప్రశాంత్ వర్మ ఓ కరని కచ్చితంగా ఒప్పుకోవాల్సిందే కానీ అలా కాకుండా రాజమౌళి తో పోల్చుతూ అతని పై కామెంట్ చేయడం కరెక్ట్ కాదని ఆడియన్స్ రియాక్షన్. అంతేకాదు గెటప్ శ్రీను తనని రాజమౌళితో పోల్చుతున్నా డైరెక్ట్ ఎలాంటి రెస్పాన్స్ లేకుండా అవును అన్నట్టు సైలెంట్ గా ఉండటం కూడా కొందరిని నొప్పిస్తుంది. కుర్రాడు డైరెక్టర్ గా ఎంత తోపు అయినా కొన్ని విషయాల్లో కచ్చితంగా జాగ్రత్త పడాల్సి ఉంటుంది. అది తెలియకపోతే మాత్రం ఎంత టాలెంట్ ఉన్నా సరే పరిగణలోకి తీసుకోరు.




# బుల్లితెర నటుడితో ప్రేమలో పడిన తనీష్ హీరోయిన్?



టాలీవుడ్ యంగ్ హీరో తనీష్ సరసన కథానాయికగా నటించింది నితి టేలర్. త్రినాథరావు నక్కిన తెరకెక్కించిన మేం వయసుకు వచ్చాం చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమైంది. ఆ సినిమాలో నీతి అందచందాలు నటనకు తెలుగు యువత మైండ్ బ్లాక్ అయ్యింది. కానీ ఈ మోడల్ కం బుల్లితెర నటికి ఆ తర్వాత తెలుగులో ఆశించినన్ని అవకాశాలు రాలేదు. అడపాదడపా కొన్ని సినిమాలలో నటించినా విజయాలు దక్కలేదు. అదే క్రమంలో ప్రస్తుతం హిందీ బుల్లితెరపై కెరీర్ ని వెతుక్కుంది. అక్కడ డ్యాన్స్ రియాలిటీ షోలు.. వెబ్ షోలతో బిజీ అవుతోంది. అంతేకాదు.. ఈ బ్యూటీ ప్రస్తుతం కోస్టార్ తో డేటింగ్ చేస్తోందని ప్రచారం సాగుతోంది. సదరు బుల్లితెర నటుడితో జోరుగా ప్రేమాయణం సాగిస్తోందని ఆ ఇద్దరి నడుమా ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ఒక రేంజులో పండిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. తాజాగా నితి నటించిన 'కైసీ యే యారియాన్ 4' వీడియో క్లిప్ ఒకటి లీక్ అయింది. ఇందులో నటుడు పార్థ్ సమతాన్ – నితి టేలర్ నడుమ స్టీమీ సీన్ పిచ్చెక్కిస్తోంది. ఆ ఇద్దరి నడుమా కెమిస్ట్రీ చూశాక అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. కైసీ యే యారియాన్ అనేది శాశ్వత అభిమానుల సంఖ్యను కలిగి ఉన్న ఒక రియాలిటీ షో. ఇప్పుడు సీజన్ 4 కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది డిసెంబర్ 4 నుండి వూట్ లో స్ట్రీమింగ్ కానుంది. పార్థ్ సమతాన్ – నితి టేలర్ ల లీక్డ్ వీడియో ఇప్పుడు బయటకు వచ్చింది. ఈ వీడియోలో వేడెక్కించే దృశ్యాన్ని చూసి అభిమానులు పిచ్చెక్కిపోతున్నారు. రీల్ జోడి కెమెరా ముందు కూడా ఎంతో సన్నిహితంగా ఒకరికొకరు చాలా సౌకర్యంగా ఉన్నారని నిరూపించారంటూ కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇది మొదటి ముద్దు అయినా లేదా అందమైన క్షణమైనా.. అభిమానులు ఈ కొత్త జంటను ఆరాధిస్తున్నారు. ఈ జంట ఒక ఇంటి వాళ్లవ్వాలని కోరుకునే అభిమానులు కూడా ఉన్నారు. మేం వయసుకు వచ్చాం ఫేం నీతి టేలర్ సాహసాల గురించి కూడా ఇప్పుడు అభిమానుల్లో చర్చ సాగుతోంది. తాజాగా తన ఇన్ స్టా వీడియో ఒకటి అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇందులో సహనటుడితో నీతి అద్భుతమైన డ్యాన్సింగ్ విన్యాసాలు అథ్లెటిక్ ఫీట్స్ తో అదరగొడుతోంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com